విలేకరులు కావలెను
చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక
ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

## రెపోరేట్‌లో కానరాని మార్పులు

**యధాతథంగా ద్రవ్యపరపతి విధానం**

**ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా**



ముంబై,ఫిబ్రవరి6 **(చట్టం)న్యూస్** : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇది. గత ఏడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 ● సంచిక : 26 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi శనివారం 7 ఫిబ్రవరి 2026 ● పేజీలు : 8 ● వెల 2/-

## మద్రాస్ హైకోర్టులో నటుడు విజయ్‌కు చుక్కెదురు

**ఆదాయపన్ను శాఖ జరిమానాపై పిటిషన్ కొట్టివేత**

చెన్నై,ఫిబ్రవరి6 : మద్రాసు హైకోర్టులో నటుడు, టీవీకే అధినేత విజయ్ కు చుక్కెదురైంది. ఆదాయపన్ను శాఖ విధించిన పెనాల్టీకి వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించగా.. విచారించిన న్యాయస్థానం విజయ్ పిటిషన్‌ను కొట్టేసింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. దీనిపై 2022లో విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. గత నెలలో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు.. ఇప్పుడు పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపన్ను రిటర్న్ దాఖలు చేసినప్పుడు ఆ ఏడాది విజయ్ రూ.35 కోట్లు ఆదాయం పొందినట్లు ఆదాయ పన్ను శాఖ మద్రాసు హైకోర్టులో నివేదిక దాఖలు చేసింది. అందుకు సంబంధించి మదింపు చేపట్టిన ఆదాయపన్ను శాఖ విజయ్ ఇంట్లో జరిపిన సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలను సరిచూడగా 'పులి' సినిమాకు తీసుకున్న రూ.15 కోట్ల ఆదాయాన్ని లెక్కల్లో చూపలేదని తేలింది. ఆ ఆదాయాన్ని దాచినందుకు రూ.1.50 కోట్ల జరిమానా విధిస్తూ ఆదాయపన్ను శాఖ ఉత్తర్వులు

మిగతా 2వ పేజీలో..

## టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

**శ్రీవారిని దర్శించుకున్నాక వేదాశీర్వచనం**



తిరుమల,ఫిబ్రవరి6 **(చట్టం)న్యూస్** :తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా సీఎంవో ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సతీసమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన ఆయన.. రంగనాయకుల మండపంలో ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తుడిగా ఎంతో మందికి

మిగతా 2వ పేజీలో..

## రేవంత్‌పై ఎన్నికల పిటిషన్

**రేవంత్ అభ్యర్థనకు హైకోర్టు తిరస్కరణ**



హైదరాబాద్,ఫిబ్రవరి6 **(చట్టం)న్యూస్** : హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. 2023లో భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు కాగా, వాటిని రద్దు చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొన్న న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

# ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

**పటిషన్లపై తాజాగా సుప్రీం మరోమారు విచారణ**

**మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6 **(చట్టం)న్యూస్** : తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో తాజాగా జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు.

అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన



# భూములపై రైతులకే హక్కులు కల్పించాం

- ట్యాంపరింగ్ చేయకుండా రికార్డులన్నీ భద్రం
- క్యూ ఆర్ కోడ్‌తో వివరాలు చూసుకునే వీలు
- లంచాల వ్యవస్థకు చరమగీతం పాడేలా భూ హక్కు పత్రాలు
- ఎవరు ట్యాంపర్ చేసినా జైలుకు పంపిస్తాం
- కలుగొట్లలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో చంద్రబాబు




**కర్నూలు,ఫిబ్రవరి6 (చట్టం)న్యూస్ :** భూమిపై ఇతరులెవరూ కన్నేయకుండా ప్రజలకు సర్వహక్కులు కల్పించామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో భూ సమస్యల ఫిర్యాదులు ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. ఇప్పుడు భూమిని ఇతరుల పేరుపైకి మారిస్తే వెంటనే తెలుస్తుంది. క్యూఆర్ కోడ్‌తో మీ ఫోన్‌లోనే మీరు చూసుకోవచ్చు. మీ రికార్డులన్నీ కంప్యూటర్‌లో భద్రంగా ఉంటాయి. భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాం అని చంద్రబాబు అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్లలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రాజముద్రతో పట్టాదారు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. వీటిని ఎవరైనా ట్యాంపర్ చేస్తే నేరుగా జైలుకే పంపిస్తాం. అలాంటి వారిని వదిలిపెట్టేది లేదు.

జీవితంలో ఎవరూ మీ భూమి మీద కన్ను వేయకుండా రక్షణ కల్పిస్తున్నట్లు ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తాను నాలుగో సారి ముఖ్యమంత్రిని అయ్యానని.. ఇప్పటి వరకు తన జీవితంలో ఇన్ని భూ సమస్యలు గతంలో ఎప్పుడూ చూడలేదని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతు కరోనా సమయంలో సైతం పని చేశారని గుర్తు చేశారు. ఏపీలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్నది తన సంకల్పమని స్పష్టం చేశారు. టెక్నాలజీకి అనుగుణంగా మార్చుకుంటూ వెళ్లాల్సి ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు చంద్రబాబు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్, పరిశ్రమలతో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతోందని పేర్కొన్నారు. ఓర్వకల్లును తాను అభివృద్ధి చేస్తే.. వాళ్లు సర్వనాశనం చేశారన్నారు. అయినా.. మీ వారసత్వ భూమిపై వైఎస్ జగన్ ఫొటో ఏమిటని రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకే రాజముద్రతో కొత్త పుస్తకాలు ఇచ్చి.. మీకు మళ్లీ హక్కు కల్పించానని వివరించారు.

మీ జుట్టు జగన్ తన చేతుల్లో పెట్టుకుని పాలించాడని విమర్శించారు. పిల్లలు స్కూల్‌కి వెళ్లితే.. ఆయన ఫొటో చూడాలి.. పొలానికి వెళ్లితే ఆయన ఫొటో చూడాలనే విధంగా వైఎస్ జగన్ ఏర్పాటు చేశారన్నారు. ఈ దుర్మార్గుడి ఫొటో చూడాల్సిన పని ప్రజలకు ఏముందని ఆయన ప్రశ్నించారు. నూటికి 80 శాతం భూ సమస్యలు వస్తున్నాయని విమర్శించారు. లక్ష ఎకరాల ప్రైవేట్ భూములను ప్రభుత్వ భూముల రికార్డుల్లో పెట్టారని మండిపడ్డారు. తాడేపల్లె సమీపంలో 10 ఎకరాల ప్రైవేట్ భూమిని హెలిప్యాడ్‌గా మార్చుకున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆగడాలను ఈ సందర్భంగా ఎండగట్టారు. 70 ఏళ్ల రికార్డున్న ఆ భూమిని ప్రభుత్వ భూమిగా రికార్డులు మార్చారని తెలిపారు. రాజకీయ లబ్ధి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం అక్రమాలు, దుర్మార్గాలు చేశారని వైసీపీ అగ్రనేతల ఆగడాలను సీఎం చంద్రబాబు బహిర్గతం చేశారు.ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎవరైనా మీ భూమిపై కన్నేస్తే జైలుకి వెళ్తారని

మిగతా 2వ పేజీలో..

## ప్రజలే మిమ్ములను వద్దనుకున్నారు

- ట్యాంపరింగ్ చేయకుండా రికార్డులన్నీ భద్రం
- క్యూ ఆర్ కోడ్‌తో వివరాలు చూసుకునే వీలు
- లంచాల వ్యవస్థకు చరమగీతం పాడేలా భూ హక్కు పత్రాలు
- ఎవరు ట్యాంపర్ చేసినా జైలుకు పంపిస్తాం
- కలుగొట్లలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో చంద్రబాబుఇప్పుడు న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటారా ప్రశాంత్ కిశోర్‌కు చీఫ్ జస్టిస్ చురకలు

2లో..

## జగన్ పర్యటనలో అపశృతి

**ఇద్దరు వ్యక్తులు దుర్మరణం**

విజయవాడ,ఫిబ్రవరి6 **(చట్టం)న్యూస్** : వైకాపా అధినేత జగన్ పర్యటన సందర్భంగా అపశ్రుతి చోటు చేసుంది. మాజీ మంత్రి జోగి రమేష్‌ను పరామర్శించేందుకు తాడేపల్లి నుంచి ఇబ్రహీంపట్నం బయల్దేరారు. ఈ క్రమంలో జోగి రమేష్ ఇంటి సమీపంలో వైకాపా నేత ఒకరు మృతి చెందారు. జగన్ పర్యటన దృష్ట్యా జోగి రమేష్ ఇంటికి వెళ్తున్న వైకాపా చిల్లకల్లు గ్రామ అధ్యక్షుడు డి.రాంబాబు పల్స్ పడిపోయి కుప్పకూలారు. సమీపంలోని ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఇబ్రహీంపట్నం లో బైక్‌పై స్టంట్ చేస్తూ రోడ్డుపై బార్ గేట్‌ను ఢీకొని యువకుడు మృతి చెందాడు. మృతుడు ఇబ్రహీంపట్నం కొత్తగేట్‌కు చెందిన భార్గవ్‌గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో వైకాపా కార్యకర్తలు రెచ్చిపోయారు. జన సమీకరణతో గుంపులు గుంపులుగా రోడ్లపైకి చేరుకుని

మిగతా 2వ పేజీలో..



## అండర్ 19 ప్రపంచకప్ చాంపియన్ భారత్

**ఫైనల్లో భారత్ చేతిలో ఇంగ్లండ్ చిత్తు!**

**100 పరుగుల తేడాతో గెలుపొందిన టీమిండియా**

**411 పరుగులతో భారత జట్టు ఆల్‌టైమ్ రికార్డు**

8లో..



# జగన్ పర్యటనలో అపశృతి

**మొదటి పేజీ తరువాయి..**

ప్రజలను అవస్థలకు గురిచేశారు. ఇబ్రహీంపట్నం రింగు, తదితర ప్రాంతాల్లో బైక్‌లతో స్టంట్‌లు చేస్తూ అలజడి సృష్టించారు. జోగి రమేశ్ సహా పలువురు వైకాపా నేతలు అక్కడే ఉన్నా వారిని నిలువరించే ప్రయత్నం చేయలేదు.పరామర్శ పేరుతో ఇద్దరి ప్రాణాలను బలి తీసుకున్నారు. మొన్న అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన జగన్.. ఇప్పుడు జోగి రమేశ్ ని పరామర్శించేందుకు విజయవాడ ఇబ్రహీంపట్నానికి చేరుకున్నారు. అయితే, ఉదయం నుంచీ జగన్ కోసం ఎదురు చూస్తూ ఓ కార్యకర్త, బైక్ స్టంట్ చేస్తూ మరో అభిమాని జగన్ యాత్రలో ప్రాణాలు కోల్పోయారు. తాడేపల్లిలోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరిన జగన్.. నాలుగు గంటలైనా ఇబ్రహీంపట్నం చేరలేదు. ఉదయం నుంచీ జగన్ కోసం పడిగాపులు కాసిన వైసీపీ కార్యకర్త రాంబాబు పల్స్ డౌన్ కావడంతో.. ఇబ్రహీంపట్నం పంచాయతీ కార్యాలయం వద్ద పడిపోయారు. వెంటనే గొల్లపూడి ఆంధ్రా హాస్పిటల్‌కు తరలించగా.. చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. అలాగే, ఇబ్రహీంపట్నం కొత్తగేట్‌కు చెందిన భార్గవ్ అనే యువకుడు బైక్‌పై స్టంట్ చేస్తూ రోడ్డుపై బారికేట్‌ను గుద్దుకోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అతన్ని సమీపంలోని ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ కన్నుమూశాడు. భార్గవ్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు. కాగా, గతేడాది జూన్ లోనూ ఇలాంటి ఘటనే గుంటూరు జిల్లాలో చోటుచేసుకుంది. సత్తెనపల్లిలో పర్యటించిన జగన్ కారు కిందపడి సింగయ్య అనే వైసీపీ కార్యకర్త మృతిచెందాడు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జగన్ పర్యటనకు వచ్చిన ప్రతిసారీ భారీగా జనాన్ని సమీకరించి వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని ఆ పార్టీ కార్యకర్తలే చర్చించుకుంటున్నారు. మరోవైపు ట్రాఫిక్, పోలీసు ఆంక్షలు విస్మరిస్తూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెస్తున్నారంటూ ప్రజలు మండిపడుతున్నారు.

## రెపోరేట్‌లో కానరాని మార్పులు

**మొదటి పేజీ తరువాయి..**

బ్యాంక్ పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది. ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావు శాతం తగ్గించింది. దాంతో గత ఏడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమోదవుతుందని ఆర్బీఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9 శాతం, రెండో త్రైమాసికంలో 7 శాతం వృద్ధి నమోదవ్వొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపింది. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని అర్బీఐ అంచనా వేసింది. కాగా జనవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.

బ్యాంక్ పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది. ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావు శాతం తగ్గించింది. దాంతో గత ఏడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమోదవుతుందని ఆర్బీఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9 శాతం, రెండో త్రైమాసికంలో 7 శాతం వృద్ధి నమోదవ్వొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపింది. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని అర్బీఐ అంచనా వేసింది. కాగా జనవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.

## మద్రాస్ హైకోర్టులో నటుడు విజయ్‌కు చుక్కెదురు

**మొదటి పేజీ తరువాయి..**

ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ విజయ్.. మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.
విజయ్ నటించిన కొత్త సినిమా 'జన నాయగన్' వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ ఎప్పుడనే ఉత్కంఠ ఇంకా వీడలేదు. ఈ క్రమంలో పన్ను జరిమానా కేసులో విజయ్ రిట్ పిటిషన్‌ను మద్రాస్ హై కోర్టు శుక్రవారం కొట్టివేసింది. 2015 సెప్టెంబర్ 30న ఐటి అధికారులు నిర్వహించిన సోదాలను అనుసరించి మాత్రమే నటుడు విజయ్ పన్నులు చెల్లించారని, అంతకు ముందు వచ్చిన ఆదాయానికి సంబంధించి కాదని, ఐటి శాఖ విధించిన జరిమానాను రద్దుచేయలేమని జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి తీర్పునిచ్చారు. ఆదాయపన్ను చట్టం ప్రకారం నిర్దేశించిన కాల పరిమితిలోపు జరిమానా ఉత్తర్వు జారీ చేయబడిందని ఆయన తేల్చారు. 015-16 ఆర్థిక సంవత్సరంలో అదనపు ఆదాయాన్ని స్వచ్ఛందంగా వెల్లడించినందుకు ఆదాయ పన్ను శాఖ తనకు రూ.1.50కోట్ల జరిమానా విధించడాన్ని వ్యతిరేకిస్తూ 2022లో నటుడు విజయ్ రిట్ పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2015లో వచ్చిన పులి సినిమా నిర్మాతలు, ఎస్‌కెటి స్టూడియోస్‌కు చెందిన పి.టి.సెల్వకుమార్, శిబు చెక్కుల ద్వారా రూ.16కోట్ల పారితోషకంతో పాటు రూ.4.93 కోట్ల నగదును చెల్లించారని, చెక్కు మొత్తానికి మాత్రమే పన్ను మినహాయింపు (టిడిఎస్) జమ చేశారని, నగదు లావాదేవీకి కాదని ఐటి శాఖ పేర్కొంది.

## ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

**మొదటి పేజీ తరువాయి..**

దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

**మొదటి పేజీ తరువాయి..**

సేవచేసే భాగ్యం దక్కిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం, భక్తుల నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు, అధికారులతో పాటు అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేలా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం.. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఉంటూనే టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవో బాధ్యతలనూ రవిచంద్ర నిర్వర్తించనున్నారు .



# భూములపై రైతులకే హక్కులు కల్పించాం

**మొదటి పేజీ తరువాయి..**

స్పష్టం చేశారు. ఏ ఒక్క తప్పు ఉన్నా ఆ పట్టాదారు పుస్తకం చించేసి.. సరి చేసి ఇంకో పుస్తకం ఇస్తామని వివరించారు. లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలని ఉద్దేశ్యంతో ఈ విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. మీకు కాల్ చేసి.. వివరాలు తీసుకుని మార్పులు చేస్తున్నామని తెలిపారు. 91 వేల మంది రైతులకు పుస్తకాలు ఇస్తున్నామన్నారు. ఏపీని భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అర సెంట్ స్థలం కోసం కుటుంబంలో తగాదాలు వస్తున్నాయని చెప్పారు. రతనాల సీమ అయిన రాయలసీమ రాళ్ళ సీమగా మారిందని.. అందుకే అన్న ఎన్టీఆర్ ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని సంకల్పించారని వివరించారు. రాయలసీమకు నీరు ఇచ్చిన తర్వాతే.. చెన్నైకి ఎన్టీఆర్ నీరు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. హంద్రీనీవా, తెలుగు గంగా, గాలేరు - నగరి ప్రాజెక్ట్‌లు అన్న ఎన్టీఆర్ ఇచ్చారన్నారు. అనంతపురంను ఉద్యానవనంగా మారుస్తున్నామని చెప్పారు. రాయలసీమలో ప్రస్తుతం అత్యధికంగా పంటలు పండించేలా నీరు ఇచ్చామన్నారు. భవిష్యత్‌లో సైతం కరెంట్ ఛార్జీలు పెంచమని చెప్పారు. తాను సీమ బిడ్డనేనని.. అన్న ఎన్టీఆర్ సైతం సీమ బిడ్డేనన్నారు. వైఎస్ జగన్ ఇప్పుడు వచ్చి రాయలసీమ అంటున్నారని పేర్కొన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. పోలవరానికి శనీశ్వరుడిలా అడ్డు తగిలారంటూ జగన్‌పై నిప్పులు చెరిగారు. గోదావరి పట్టిసీమ పెట్టి.. కృష్ణా డెల్టాకు ఇచ్చే100 టీఎంసీల నీరు రాయలసీమకు మళ్లించి ఆ ప్రాంతంలో కరువును తొలగించామన్నారు.

కరువు జిల్లాల్లో కియా కార్లు పరుగెత్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. అలా సీమను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ప్రపంచానికి రాయలసీమ హార్టికల్చర్ అవుతుందని అభివర్ణించారు. నగదు కోసం.. కమిషన్‌లకు కక్కుర్తి పడి ఎన్‌జీటీ అనుమతి లేని ప్రాజెక్ట్ తెచ్చి.. తనపై బురద జల్లాలని చూశారంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తుంగభద్ర (టీబీ) డ్యాం నీళ్లు కర్నూలు జిల్లా ప్రజలు ఎక్కువగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్డీఎస్ పూర్తి చేసి.. గుండ్రేవుల కోసం పక్క రాష్ట్రాలతో మాట్లాడి ఒప్పించి నిర్మిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. వేదవతి ప్రాజెక్ట్ తానే ప్రారంభించి.. పూర్తి చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ చుట్టూ తీవ్రవాదులు ఉండే సమయంలో.. ఆ నగరాన్ని తాను అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. వారికి తాను అడ్డు తగులుతున్నానని తిరుపతిలో తనపై దాడికి దిగారని.. కానీ ఆ వెంకటేశ్వర స్వామి తనను కాపాడారన్నారు. బల ప్రదర్శన అనేది ఎన్నికలలో చూపించుకోవాలని.. మిగతా సమయంలో ప్రజా సేవ చేయాలన్నారు. రాజకీయాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తే తాట తీస్తానని వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు హెచ్చరించారు. 1995లో ఉమ్మడి ఏపీ సీఎంగా తాను ఉన్నానని.. కాబట్టే ఇప్పుడు హైదరాబాద్ ,సైబరాబాద్ నగరాలు ఉన్నాయని తెలిపారు. తాను చిత్రగుప్తుడిలా అన్ని రాసుకుంటూ ఉంటానని సీఎం చంద్రబాబు చెప్పారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో వాడే



నెయ్యిని కూడా కల్తీ చేశారు. సీబీఐ, సిట్ ఏమీ లేదని చెప్పారని అంటున్నారు. అందులో జంతువుల కొవ్వు కలిసిందని ఎన్‌డీడీబీ నివేదిక వెల్లడించింది. బాత్‌రూమ్ క్లీన్ చేసే రసాయనాలతో కల్తీ నెయ్యి సరఫరా చేశారు. శ్రీశైలంలో కూడా రసాయనాలతో ప్రసాదం కల్తీ చేశారు. నేను సీఎం అయ్యాక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించాం. తితిదే ఈవోను మార్చి మంచి ఆఫీసర్‌ను తీసుకొచ్చాం. గతంతో పోలిస్తే లడ్డూలో చాలా వ్యత్యాసం ఉందని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఫరూక్, టిజి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే మిమ్ములను వద్దనుకున్నారు

**ఇప్పుడు న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటారా ప్రశాంత్ కిశోర్‌కు చీఫ్ జస్టిస్ చురకలు**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి6 ప్రశాంత్ కిశోర్ కు చెందిన జన్ సురాజ్ పార్టీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. గతేడాది బిహార్‌లో జరిగిన ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చురకలంటించారు. ఇప్పుడు ఈ న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 238 స్థానాల్లో పోటీకి దిగిన ప్రశాంత్ కిశోర్ పార్టీ.. ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఇందులో ఎన్డీయే కూటమి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, గెలిచిన కూటమి సభ్యులు ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి.. ఒక్కో మహిళకు రూ.10వేలు పంపిణీ చేశారని జన్ సురాజ్ పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ క్రమంలో కూటమి గెలుపు చెల్లదని ప్రకటించాలని ఆ పార్టీ కోరింది. అయితే జస్టిస్ సూర్యకాంత్ (అతతి.÷బి ఏబీబబితిఇ. ఘాబీసాజీ ఐజీనిబి) నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది.

ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. 'మేము ఇలాంటి నోటీసులు జారీ చేయలేం. ఎన్నికల్లో ఓడిపోయారు కాబట్టి.. మొత్తం ఫలితాన్ని పక్కన పెట్టాలని మీరు కోరుతున్నారు. ఇలాంటి అంశాలపై రాజకీయ పార్టీలు కాకుండా.. సామాన్యులు కోర్టుకు రావడాన్ని మేం స్వాగతిస్తాం. ఒకవేళ.. మీ పార్టీ అధికారంలోకి వచ్చినా మీరూ అదే చేస్తారు' అని వ్యాఖ్యానించారు. ఇంకా ఏమైనా ఫిర్యాదులు ఉంటే బిహార్ హైకోర్టును ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది.

# ఒక్క అవకాశం ఇవ్వండి మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాను





**అందోల్ మండల్ ప్రతినిధి ఫిబ్రవరి 6 (చట్టం)న్యూస్ :** ఆందోల్- జోగిపేట మున్సిపాలిటీలో( 9)వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కుమార్ ఇంటింటి ప్రచారంలో ఈరోజు 9వ వార్డు లో ప్రతి గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం ముందుకు కదిలింది.ఇంకా ఏమైనా వార్డులో ఏమేమి సమస్యలు ఉన్న నాదృష్టికి తీసుకువస్తే నాకు తెలియజేస్తే ఆ సమస్యలు మన ప్రియతమ నేత రాష్ట్ర ఆరోగ్య వైద్యుడసైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు"శ్రీ దామోదర రాజనర్సింహ"సార్ దృష్టికి తీసుకువెళ్లి భారీ ఎత్తున నిధులను తీసుకువచ్చివార్డును ఆదర్శవంత కాలనీగా తీర్చిదిద్దడమే నా ఆశయం నా కల అందుకే మీ అందరిని విజ్ఞప్తి చేయదల్చుకున్న గతంలో ఉన్న వారిని చూశారు ఇప్పుడు వచ్చే వ్యక్తిని చూడండి ఆగండి ఆలోచించండి ఆలోచించి మీ అమూల్యమైన ఓటు చెయ్యి గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని మీకు ఏ సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించే దిశగా ముందుకు కదులుతాను మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది ఓటు వేసి గెలిపించుకునే బాధ్యత మీది ఈ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి దామోదర్ సార్ కు గిఫ్టుగా ఇవ్వాలని వార్డు ప్రజలను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

ఈ కార్యక్రమంలో:-తుపాకుల సునీల్ కుమార్ శేఖర్ కన్నా అనిల్ రాజ్,పుట్నాల బాలరాజ్,మైనుద్దీన్, రెడ్డిపల్లి శ్రీనివాస్, సాయికిరణ్,,కుమార్ కైసర్,సుధాకర్, మహబూబ్,వినోద, షబానా మైనార్టీ సోదరి సోదరీమణులు కాలనీకి చెందిన ఓటర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏదులాపురంలో కమల వికాసం..

**5వ వార్డులో హలావత్ సురేష్ - జోరుగా ప్రచారం**



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 06:** ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల వేడి పతాక స్థాయికి చేరింది. 5వ వార్డు బీజేపీ అభ్యర్థి హలావత్ సురేష్, తమ ప్రచారంలో దూసుకుపోతున్నారు. శుక్రవారం వందలాది మంది కార్యకర్తలతో కలిసి వారు నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి ఓటర్ల నుంచి విశేష స్పందన లభించింది. కరపత్రాలు పంచుతూ, బీజేపీ అభ్యర్థులు తమకు ఓటు వేయాలని అభ్యర్థించగా.. స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈసారి కచ్చితంగా బీజేపీని గెలిపిస్తామని ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలపడం విశేషం. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ 'ఆరు గ్యారెంటీలను' అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. తమను గెలిపిస్తే వార్డుల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని, ఆదర్శ వార్డులుగా తీర్చిదిద్దుతామని సురేష్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బీజేపీ ఖమ్మం రూరల్ మండల్ ప్రెసిడెంట్ జాటోత్ మధు నాయక్ మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.





## బానిస భావజాలంలో విమర్శల జోరు !

గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మటాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశాం గురించి, ప్రపంచం గురించి తెలియదునుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్దత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు. టెక్నాలజీ అభివృద్ధి కోసం, ఆ రంగంలో ప్రముఖులతో సంబంధాల కోసమే సంప్రదించానని, అతను నేరస్తుడని తెలీదని పురి చెబుతున్నారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన క్రిమినల్ గురించి ఐఎఫ్ఎస్ మాజీ అధికారికి తెలియదనడం బుకాయింపున అంటున్నారు. అయితే అందులో బిల్‌గేట్స్, ట్రంప్, క్లింటన్, హిల్లరీ క్లింటన్ ఇలా ఎందరో ప ఏర్లు ఉన్నాయి. అప్పట్లో ఏదో సందర్భంలో అతనిని కలిసే ఉంటారు. అంతమాత్రాన అతనో సచ్చీలుడిగా, అతనికి పెద్ద హోదా ఆపాదించి మనలను మనం చిన్న చేసుకోవడం దారుణం. 2017 జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించడం మినహా మిగతాదంతా అబద్ధమని, ఆ నేరస్తుడి కల్పనలని పేర్కొంటూ కేంద్రం ఖండించింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఇ మెయిల్స్‌కు సంబంధించిన అంతర్జాతీయ కథనాలపై స్పందించడం సరికాదు. ఎవరికి వారు ఏదో ఊహించుకుని ఎప్‌స్టిన్‌ను ఆకాశానికి ఎత్తడం, అతనో దేవదూతగా భావించడం దుర్మార్గం. ఒక లైంగిక వ్యభిచారి అయిన ఎప్‌స్టిన్ గురించి తెలుసుకుంటే మంచిది. ట్రంప్, బిల్ క్లింటన్ మొదలు ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ప్రముఖుల చీకటి కోణాలను వెలుగులోకి వచ్చాయని అనుకోవడం కూడా అంతే పొరపాటు. ఇలాంటి కథనాలను వండివార్చే లెఫ్ట్ నేతలు దేశం గురించి ఆలోచిస్తే మంచిది. ముందుగా రాహుల్ పేరు ఎందుకు ప్రస్తావనకు వచ్చిందో నిలదీస్తే మంచిది. మోడీని నిందించాలనుకుంటే పార్లమెంటులో నిలదీయండి. అతని నిర్ణయాలను తిప్పికొట్టండి. పార్లమెంటులో మాట్లాడడం చేతకాని నేతలంతా జెఫ్రీ ఎప్‌స్టీన్ అనే ఓ వ్యభిచారి కథనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, అదికూడా అతను ఈ భూమ్మీద లేడు కనక వివరాలు ఇవ్వలేడు కనుక బురదజల్లడం సరికాదు.

## 10వ వార్డు ప్రచారం జోరు అందుకున్న హస్తం పార్టీ




**మహబూబాబాద్ జిల్లా మరిపెడ, ఫిబ్రవరి 6, చట్టం న్యూస్, :** మరిపెడ మున్సిపాలిటీలో 10వ వార్డ్ జోరందుకున్న హస్తం పార్టీ నాయకుల ప్రచారం 10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ పార్వతి చిన్న జోరుగా ప్రచారం చేస్తూ చేతి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఇంటింట ప్రచార నిర్వహించారు. ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందనతో ఈ ఎన్నికలలో విజయం సాధించడం ఖాయమని 10 వ వార్డు నాయకులు ధీమా వ్యక్తం చేశారు ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ పేదల జీవితాల్లో ఈ పథకాలు తీసుకొస్తున్న మార్పును తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని ఇంటింటి ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో బోడ కవిత రమేష్ నాయక్ రామస్వామి వెంకన్న కాటయ్య యూత్ నాయకులు రంజిత్, ఇద్దయ్య , అమ్ము నాయక్, నాగన్న, బద్రి, రమేష్, గుగులోతు మోహన్ నాయక్, విరోజి నాయక్, వినోద్ కుమార్, బానోత్ నరేష్, ఇస్లావత్ బాల, ఆర్ట్ రవి,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో వార్డు సభ్యుల జిల్లా కమిటీల నియామకం



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 6 ,( చట్టం బ్యూరో ) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో త్వరలో వార్డు సభ్యుల కమిటీలు వేయనున్నట్లు తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వార్డు సభ్యుల సంక్షేమ లక్ష్యంగా నిరంతరం పోరాడడానికి సిద్ధంగా ఉన్న వార్డు సభ్యులకు అవకాశాలు కల్పించనున్నట్లు వార్డు సభ్యుల సంక్షేమ లక్ష్యంగా నిరంతరం పనిచేసేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని కోరారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో వార్డు సభ్యుల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర కోశాధికారి బత్తిని అనిల్ గౌడ్ , పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నెయ్యి కల్తీపై నాలుగు నివేదికలు

### కల్తీ రిక్రూట్÷-మెంటును చేసిన జగన్

### హోంమత్రి అనిత ఎద్దేవా



అమరావతి,ఫిబ్రవరి6 : రాష్ట్రంలో కల్తీ రిక్రూట్‌మెంట్ బోర్డును జగన్ స్థాపించారని హోం మంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు. కల్తీ పాలనతో మహాపాపం చేసి ఎదురుదాడి చేయడానికి సిగ్గనిపించట్లేదా అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని ఒకటి కాదు రెండు కాదు నాలుగు నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. అందులో సీఎఫ్‌టీఆర్‌ఐ నివేదిక 2022లో వైకాపా హయాంలో వచ్చిందే అన్నారు. సీఎఫ్‌టీఆర్‌ఐతో పాటు ఎన్‌డీడీబీ, ఎన్‌డీఆర్‌ఐ, సిట్ నివేదికలు అన్నీ కల్తీని ధ్రువీకరించాయని స్పష్టం చేశారు. జంతు కొవ్వు అవశేషాలు నిర్ధారించే సామర్థ్యం తమ వద్ద లేదని మాత్రమే ఎన్‌డీఆర్‌ఐ చెబితే.. దానిని పట్టుకుని జంతుకొవ్వు లేదని ప్రచారం చేసుకుంటారా అని మండిపడ్డారు. లడ్డూలో కల్తీ జరగలేదనటానికి తాడేపల్లి ప్యాలెస్‌లో ముద్రించే సాక్షి కరపత్రం కాకుండా మరేదైనా నివేదిక వైకాపా వద్ద ఉందా అని ప్రశ్నించారు. టాయిలెట్ క్లీనింగ్‌కు వాడే 'లబ్సా' అనే రసాయనం వాడి మహా అపచారానికి ఒడిగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాయ్ హత్యకు ముందు ఎలాంటి మైండ్ గేమ్ ఆడారో.. కల్తీ నెయ్యి వ్యవహారంలోనూ అలాంటి మైండ్ గేమ్ ఆడుతున్నారని ధ్వజమెత్తారు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న ఇలాంటి వారిని రాజకీయాల్లో లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని హోం మంత్రి అన్నారు. ఇంత జరిగినా కనీసం పాశ్చాత్తాపం ప్రకటించడం లేదన్నారు. ఎదురుదాడితో ఏం సాధిస్తారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ వ్యవహారాన్ని తొక్కిపెట్టి, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని, ఇది క్షమించరాని మహా పాపం అని ఆమె అభివర్ణించారు. దేవుడితో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులను, అపవిత్ర ఘటనలను గుర్తుచేస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు భక్తులు తిరుమలకు రావాలంటే అనుమానించే పరిస్థితి ఏర్పడిందని, జగన్ తప్పులు చేసి తమపై ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. దుర్మార్గాలు చేసి తిరిగి ఎదురుదాడి చేస్తున్నారని, శ్రీవారిపై జగన్‌కు నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలు, సంప్రదాయాలపై దాడులు పరాకాష్టకు చేరాయని అనిత విమర్శించారు.

# పరామర్శలు కాదు..బలప్రదర్శనలు

### జగన్ పర్యటనలతో సామాన్యులకు ఇక్కట్లు

### మాజీ సీఎం తీరుపై మండిపడ్డ మంత్రి డోలా

విజయవాడ,ఫిబ్రవరి6 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన పరామర్శల పర్యటనలు బలప్రదర్శనలుగా మారాయని, ట్రాఫిక్ అంతరాయంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ విజయవాడ పర్యటనపై కీలక వ్యాఖ్యలు చేశారు.. జగన్ పర్యటనకు తామెప్పుడూ ఆటంకం కలిగించమని స్పష్టం చేశారు. శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వీరాంజనేయ స్వామి హాజరై మాట్లాడారు. జగన్ పర్యటన వల్ల ప్రజలకు ఇబ్బంది ఉండకూడదని మంత్రి చెప్పుకొచ్చారు. మాజీ సీఎం పర్యటన వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వంపై బురదజల్లితే చూస్తు ఊరుకోమని హెచ్చరించిన ఆయన.. జగన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించమని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఎక్కువసేపు ఆపించద్దని సీఎం చంద్రబాబు తమను ఆదేశించారని.. ప్రజల సౌఖ్యమే మనకు కావాలని చెబుతారని మంత్రి ప్రస్తావించారు. జగన్ పెళ్లిళ్లు, ఫంక్షన్ల వద్ద కూడా తమ ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రాజకీయం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ తన బుద్ధి మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. 2047 నాటికి ఇండియా అభివృద్ధి చెందుతున్న దేశం నుంచి అభివృద్ధి చెందిన దేశంగా మారాలని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఆకాంక్షించారు. 'ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో మనం రెండో స్థానంలో ఉన్నాం. జీడీపీలో మూడో స్థానంలో చేరబోతున్నాం. మనమిత్ర, ఆధర్ సెంటర్స్, మీ సేవ వంటి టెక్నాలజీ మొత్తాన్ని మన శాఖ ద్వారా ఇంప్లిమెంటేషన్ చేస్తున్నాం. ప్రభుత్వానికి సంబంధించిన సుమారు 100 సేవలను మేము అందిస్తున్నాం. సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల నుంచి ఈ సేవలు అందిస్తున్నాం. వీటి తనిఖీల కోసం కోసం సుమారు 70 నుంచి 100 మంది సిబ్బంది కేటాయిస్తున్నాం. లోపాలు సరిదిద్ది సక్రమమైన మార్గంలో ప్రజల కోసం సరైన సేవలు అందిస్తాం. కొత్త సిబ్బందికి ఓరియెంటేషన్ ప్రోగ్రాం ద్వారా ట్రైనింగ్ ఇస్తున్నాం. క్వాలిటీ వర్క్ చేయించుకోవడానికే ఇంత మంది సిబ్బందిని కేటాయిస్తున్నాం. ప్రభుత్వం నుంచి అందే పథకాలు అందుతున్నాయో లేదో ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాం' అని మంత్రి తెలిపారు.

## సిగాచీ మృతుల కుటుంబాలకు మోసం

**కోటి సి÷-తానని చెప్పి..రూపాయి కూడా ఇవ్వలేదు**
**ఇచ్చినట్లు రుజువు చేస్తే ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తా**
**సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్**

సంగారెడ్డి,ఫిబ్రవరి6 : సిగాచీ బాధిత కుటుంబాలకు కోటి ఇచ్చినట్లు రుజువు చూపితే తాను రాజకీయాల నుంచి వైదొలుగతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ విసిరారు. సంగారెడ్డి జిల్లాలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 54 మంది మృతి చెందిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఆ బాధిత కుటుంబాలకు రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. 'సిగాచి ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా' అని ఛాలెంజ్ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా, మరుసటి రోజు మాత్రమే సీఎం వచ్చారన్నారు. కంపెనీ రూ.25 లక్షలు ఇచ్చినా.. రేవంత్ ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలను గుర్తుచేస్తూ మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పెన్షన్‌ను 4 వేల రూపాయలకు పెంచుతామని బాండ్ పేపర్‌పై రాసిచ్చినా అమలు కాలేదన్నారు. కళ్యాణ లక్ష్మి కోసం కేసీఆర్ ఇచ్చిన లక్షా 116 రూపాయల కంటే రేవంత్ తులం బంగారం అదనంగా ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఫ్రీ బస్సు పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని.. పురుషుల బస్సు ఛార్జీలను డబుల్ చేశారని విమర్శించారు. ఇస్నాపూర్‌లో గత రెండేళ్లలో గజం రోడ్డు కూడా వేయలేదని, చిన్న డ్రైనేజీ కూడా కట్టలేదన్నారు. కరోనా సమయంలో కేసీఆర్ ప్రజలను కాపాడారని హరీశ్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ లేని లోటు ఇప్పుడు అందరికీ తెలుస్తోందన్నారు. పనులు ఎవరు చేస్తారో గమనించి ఓటు వేయాలని హరీశ్ సూచించారు. బీజేపీని కార్మికులు, పేదల వ్యతిరేక పార్టీ అని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ సీఎం అన్న విషయాన్ని మర్చిపోయి ఏదేదో మాట్లాడుతున్నారని.. సీఎం మాట్లాడే భాష తగినది కాదన్నారు. కేసీఆర్‌ను బూతులు తిడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ను జైలుకు పంపాలని చెబుతున్నారని విమర్శించారు. రెండేళ్ల తర్వాత మళ్లీ కేసీఆర్ సీఎంగా, తాను మంత్రిగా వస్తానన్నారు. అందరి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో డబ్బులు పంచితే తీసుకోవాలని.. ఓటు మాత్రం కారు గుర్తుకే వేయాలని ప్రజలను మాజీ మంత్రి హరీశ్ రావు కోరారు. ÷ూగా.. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పర్యటించిన హరీశ్ రావు.. అక్కడి మహిళలతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. మహిళలతో ముచ్చటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ఆశీర్వదిస్తే ఐదు సంవత్సరాలు ప్రజా సేవ చేస్తాశీ మేకల శారద సురేష్.

- అభివృద్ధికి పాటుపడుతూ ప్రజల మధ్య ఉంటాం.
- పేద ప్రజలకు అండదండగా ఉంటూ ఆపదలో ఆదుకుంటాం.
- 10వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి మేకల శారద సురేష్




**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/ కేసముద్రం :** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి మేకల శారద సురేష్ ప్రచారంపై సానుకూల చర్చ జరుగుతున్నది ప్రజలు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి . ప్రచారంలో భాగంగా వారు 24 గంటల సేవలందిస్తానని చెప్పారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తు అభివృద్ధి దిశ లోరాజీ పడబోమని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని గల్లి గల్లిలో కొత్త సిసి రోడ్లు మరుగుదొడ్ల సమస్యలను మురికి కాలువల సమస్యలను తీరుస్తూ కొత్తవి నిర్మిస్తామని గట్టి హామీ ఇస్తున్నారు .రాజకీయాల్లో డబ్బులు కాదు ప్రజా సేవను గుర్తించి ఓటు వేయాలని మేకల శారద సురేష్ ఓటర్లను ఆకట్టుకున్నారు. తనను గెలిపిస్తే పదో వార్డును ఆదర్శ వార్డు గా తీర్చిదిద్ది చూపుతామని. ప్రజలకు హామీ ఇచ్చారు. మహిళల కోసం తనకు ప్రత్యేక కార్యచరణ ఉందన్నారు నిరుద్యోగ యువత యువకుల కోసం తాను నిరంతరం శ్రమిస్తారని వారికి అవసరమైన చోట ఉపాధి కల్పిస్తామని అన్నారు అంతేకాకుండా త్రాగునీరు పారిశుద్ధం పింఛన్లు అర్హులందరికీ అందేలా చూస్తామని. ప్రజల కోసం 24 గంటలు తన ఇంటి తలుపు తెరిచే ఉంటాయని ఈ సందర్భంగా భరోసా ఇస్తున్నామని చెప్పుకొచ్చారు వార్డులో స్థానికంగా అందుబాటులో ఉండని అభ్యర్థులకు ఓటు వేస్తే ఐదేళ్లు నష్టం వాటిల్లుతుందని ఆర్ గ్యారంటీల పథకాలు ప్రజలను ముంచి గద్దెనెక్కిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు అన్నారు. ఈ ఎన్నికలు ధనవంతులఎన్నికలు కావని పేదవారి ఎన్నికలని ఈ సందర్భంగా మేకలశారద సురేష్ ప్రజలను వేడుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో భాష బోయిన వెంకన్న నారబోయిన రమేష్ గాజగోని సునీల్ కోడి కుమారు రజిని సాయిలు రాజు పండు శ్రీకాంత్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## 21 వ డివిజన్ లో గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి వరాల నర్సింగం

**ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట జిల్లా నేతలు**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 6, (చట్టం బ్యూరో) :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని నగరపాలక సంస్థ 21 డివిజన్ కు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల నర్సింగం గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్నారు ఇంటింటి ఆ తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో నిరంతరం అందుబాటులో ఉంటూ మీలో ఒకటిగా కుటుంబ సభ్యుడిగా ముందు ఉండి పనిచేస్తానని పేర్కొన్నారు. డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయనకు మద్దతుగా పలువురు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా నిమ్మకూరు గ్రామంలో ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం...



తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులుగా నియమించబడిన వీరంకి వెంకట గురుమూర్తి గారి ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ గారితో కలిసి పాల్గొని... నిమ్మకూరు గ్రామంలో మన దైవం నందమూరి తారక రామారావు గారి గృహమును వనమా వాసు గారు, కొనకంచి సురేష్ గారు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు గారు, నున్నా నవీన్ చౌదరి.. సందర్శించడం జరిగింది..

## మండల స్థాయి తెలుగు ప్రతిభ పరీక్షలో విజేతలు.

**పెగడపల్లి, ఫిబ్రవరి 06 ( చట్టం న్యూస్):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల స్థాయి తెలుగు ప్రతిభ పరీక్షలో విజేతల వివరాలు.

సీనియర్స్ : ఫస్ట్. చీ. విక్కి, -10వ్త సుద్దపెల్లి. సెకండ్. ఎ. మైథిలి -10వ్త ఐతిపెల్లి.థర్డ్. ఇ. అక్షిత -10వ్త నామాపూర్.

జూనియర్స్ : ( ఆరు.ఏడు.ఎనిమిది.)

ఫస్ట్. నా. శివ - 7వ్త మద్దులపల్లి.

సెకండ్. జు. రిషి - 7వ్త ఆరవెల్లి.

థర్డ్. ౨. అక్షర - 7వ్త పెగడపల్లి.



# అది పులి కాదు పిల్లి అని నిర్ధారించిన ఫారెస్ట్ అధికారులు

**ఎండపల్లి, ఫిబ్రవరి 6 చట్టం :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట్ గ్రామ శివారు పొలాల వద్ద చిరుత పులి సంచరిస్తుందని గ్రామస్తులు డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఏ.గీరయ్య, సమాచారం ఇవ్వగా సమాచార మేరకు అట్టి ప్రాంతంలో తనిఖీలు చేయగా అక్కడ ఉన్నటువంటి పాదముద్రలు జంగ పిల్లి, నక్క పాదముద్రలుగా నిర్ధారించడం అయినది . కావున ఈ సందర్భంగా ఏ గీరయ్య, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లాగలమర్రి మాట్లాడుతూ ఇలాంటి వదంతులను ఎవ్వరు కూడా నమ్మవద్దని గ్రామస్తులకు తెలియజేస్తూ ఇకముందు కూడా ఏమైనా అడవి జంతువులకు సంబంధించి గాని మరి ఏ ఇతర సమాచారం ఉన్న వారికి తెలియజేయవలసిందిగా తెలిపినారు. ఈ తనిఖీల్లో ఏ గీరయ్య, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లాగలమర్రి, రాజేందర్ వాచర్ లు పాల్గొన్నారు.







## ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వనమా వాసు





**ఖమ్మం బ్యూరో చట్టం న్యూస్ పిబ్రవరి 06 :** తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులుగా నియమించబడిన వీరంకి వెంకట గురుమూర్తి ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ తో కలిసి పాల్గొని... నిమ్మకూరు గ్రామంలో మన దైవం నందమూరి తారక రామారావు. గృహమును వనమా వాసు , కొనకంచి సురేష్ , తుమ్మలపల్లి నాగేశ్వరరావు , నున్నా నవీన్ చౌదరి.. సందర్శించడం జరిగింది..
జోహార్‌బిఎన్టీఆర్ జైతెలుగు

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా.

**7వ వార్డు సభ్యుడు కుర్వ మంగమ్మ మల్లేష్.**



**చేవెళ్ల ఫిబ్రవరి 06 (చట్టం) :** ప్రజలకు అందుబాటులో ఉంటు వార్డును అభివృద్ధి చేస్తా ఆదరించండి అంటూ మున్సిపల్ 7వ సభ్యుడు కురువ మంగమ్మ మల్లేష్ గడపగడపకు ప్రచారంలో ప్రజలను అభ్యర్థించారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కురువ మంగమ్మ మల్లేష్ గడపగడపకు తిరుగుతూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు...ప్రజలకు అందుబాటులో ఉంటా అభివృద్ధి చేస్తా ఆదరించండి అంటూ ప్రజలకు, విన్నపించుకున్నాడు.గ్రామంలో ఉంటూ నిత్యం ప్రజతో మమేకమైన వ్యక్తిగా, ప్రజలకు సేవ చేస్తానని అన్నారు.. కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వార్డు ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధశీ గా ఉండండి...

**వడ్డెశీ. విజయ్ పిలుపునిచ్చారు...........**



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 06 :** త్వరలో జరిగే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో 60 డివిజన్లో పోటీ చేస్తామని ఖమ్మం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అడాహాక్ కమిటీ సభ్యులు వడ్డెశీ. విజయ్ అన్నారు. అన్ని డివిజన్ లో త్వరలో నగర కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర ను చేస్తామని చెప్పారు పాదయాత్రలో భాగంగా ఆ డివిజన్లో పార్టీ దిమ్మలను మరమ్మతులు చేయించుకుంటూ డివిజన్లో ఉన్న పరిస్థితులను సమస్యలను పరిష్కరించుకుంటూ వెళ్దామని అని అన్నారు దీనికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు కార్యకర్తలు నాయకులు సహకరించాలని కోరారు మన అన్న ఎన్టీఆర్ ఆశయాలు అనుగుణంగా నిత్యము మనం ప్రజలలో ఉంటూ మన ఆది నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి ని చెప్పుకుంటూ మరియు మన యువ నాయకుడు నారా లోకేష్ ఈవగళం స్ఫూర్తితో మన పాదయాత్రలు ముందుకు సాగుతాయని అన్నారు ఈ పాదయాత్ర లో రాష్ట్ర నాయకులు ఖమ్మం పార్లమెంట్ అడాక్ కమిటీ సభ్యులు కూరపాటి వెంకటేశ్వర్లు మరియు కేతినేని హరీష్ చంద్ర పాల్గొంటారని ఒక ప్రకటనలో వడ్డెశీ. విజయ్ తెలిపారు కావున ఖమ్మం నగర కమిటీ లోని సభ్యులందరూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా పేరుపేరునా తెలియజేశారు

# గెలుపు బాటలో 12వ వార్డ్ కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తరాల వీరేష్ యాదవ్.

- మెజార్టీ కోసం వెయిటింగ్ తరాల వీరేష్ యాదవ్.
- అభివృద్ధి తన ధ్యేయం, ప్రజాసేవే తన లక్ష్యం.
- ఆరు గ్యారంటీల పథకాలను చూసి ఆశీర్వదించండి.





**మహబూబాబాద్ జిల్లా చట్టంన్యూస్ /కేసముద్రం :** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల 12వ వార్డుకు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తరాల వీరేష్ యాదవ్ పోటీ చేస్తున్నందున వారు మాట్లాడుతూ తనకంటూ మేనిఫెస్టో ఏమీ లేదని కాంగ్రెస్ సంక్షేమ పథకాలే తన మేనిఫెస్టో గా పని చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, ఆశీస్సులతో అభివృద్ధి చేస్తానని అన్నారు.ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఇంటికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, ఉచిత బస్సు,500 గ్యాస్, గృహలక్ష్మి 200 యూనిట్స్ కరెంటు,మహిళలకు ఉచిత బస్సు,సన్నబడ్లకు బోనస్, రేషన్ షాప్ లో సన్న బియ్యం వంటి అనేక పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని అన్నారు. తన మీద విశ్వాసంపై తనను గుర్తించి బి ఫామ్ ఇచ్చి అభ్యర్థిగా నిలబడి ప్రజలపై నాపై ఉన్న నమ్మకం విశ్వాసం పోకుండా చూసుకుంటానని వారు అన్నారు. తన అనుభవంతో వార్డులో ప్రతి సమస్య తెలుసు అని అదే అనుభవంతో ప్రజా సేవ చేసుకునే భాగ్యం కలిగిందని ఓటర్లారా దీవించండి అని ఈ సందర్భంగా కోరారు. ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాడు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాజుద్దీన్ మాజీ ఉపసర్పంచ్ రఫీ ముజ్జు రషీద్ ఖాన్ . శృతి కళాబృందం వారిచే ఆటపాటలతో ప్రచార రథం కొనసాగించి.కాంగ్రెస్ నాయకులు యువ నాయకులు మహిళా నాయకులు. పాల్గొన్నారు.

-------------

# ప్రభుత్వ పథకాలే అండదండగా గెలిపిస్తాయి.

- ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రడం శ్రీను.
- ఆరుగ్యారంటీల పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని దీవించండి.
- స్థానిక అభివృద్ధిని చూసి ఓటు వేసి గెలిపించండి.





**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం :** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో కాంగ్రెస్ బీఫామ్ ఇచ్చినటువంటి అభ్యర్థి రడం శ్రీను ప్రజల ఆశీస్సులతో పోటీకి సిద్ధమఇనట్లు ప్రజలతో తనకున్న అనుబంధ బంధమే కారణమని అన్నారు ఇంటింటి గడపగడపకు ప్రచారంలో భాగంగా తన మేనిఫెస్టో కాకుండా అభివృద్ధికి దిశగా అడుగులు వేస్తూ ప్రచారం జోరుగా చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ .మండల నాయకులు నీలం దుర్గేష్ లు మాట్లాడుతూ. ప్రభుత్వం అందించేటువంటి సకల సౌకర్యాలను పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు సేవ చేస్తున్నామని ఆరు గ్యారంటీల పథకాలను మహిళలకు పెద్ద పీట వేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు అండదండగా ఉంటూ రుణమాఫీలను చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి చేతి గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు ఏడవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన రడం శ్రీనును అధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధి పదంలో ఈ యొక్క వార్డును ఉంచుకోవాలని ప్రజల సమస్యలపై ఎల్లవేళలా అండదండగా ఉండే రడం శ్రీను ఆశీర్వదించినట్లయితే ఐదు సంవత్సరాలు ప్రజాసేవ దైవ సేవగా భావిస్తాడని వారు అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఏడవ వార్డు ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళ నాయకులు యువ నాయకులు పాల్గొన్నారు.

------------

# 12వ వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరిస్తా

- మీ అమూల్యమైన ఓటు ఎయిర్ కండిషనర్ గుర్తు పై ఓటు వేయండి
- గంట్ల గౌతమ్ రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా మరిపెడ, ఫిబ్రవరి 6, చట్టం న్యూస్ :** మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికల్లో 12వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి గంట్ల గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో 12 వ వార్డు ని ఒక్కసారి ఆదరించి ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గంట్ల గౌతమ్ రెడ్డి తెలిపారు. మరిపెడ మున్సిపాలిటీలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మీ ఆదరాభిమానాలతో 12 వ వార్డు లోని ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. రేషన్ కార్డులు, వృద్ధులకు పెన్షన్ వచ్చే విధంగా చేస్తామన్నారు. యువత చదువు కు బుక్స్ మెటీరియల్ కానీ క్రీడా సామాగ్రి కానీ పేద విద్యార్థుల చదువు కు అండగా ఉంటామన్నారు మన వార్డులో ఎక్కడెక్కడ ఏ ఏ సమస్యలు ఉన్నాయో అన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి, మీ అందరి సహకారంతో సమస్యల పరిష్కారానికి నా వంతు కర్తవ్యం గా కృషి చేస్తానన్నారు. మీ ఇంటి బిడ్డగా, నన్ను ఆదరించి, మీలో ఒకరిగా అనుకొని ఎయిర్ కండిషనర్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తమనబోయిన



ఉమేష్, వంగవీటి భరత్, గుండ గాని నరేష్, వెర్మ రెడ్డి ప్రవీణ్ రెడ్డి, కాసారపు రమేష్, ఉప్పల మహేష్, గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి శ్రేణులు

**ఖమ్మం బ్యూరో చట్టం న్యూస్ పిబ్రవరి 06 :** తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులుగా నియమించబడిన వీరంకి వెంకట గురుమూర్తి ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ తో కలిసి పాల్గొని... నిమ్మకూరు గ్రామంలో మన దైవం నందమూరి తారక రామారావు. గృహమును వనమా వాసు , కొనకంచి సురేష్ , తుమ్మలపల్లి నాగేశ్వరరావు , నున్నా నవీన్ చౌదరి.. సందర్శించడం జరిగింది..
జోహార్‌బిఎన్టీఆర్
జైతెలుగు





## 6వ వార్డులో దూసుకుపోతున్న ఎన్నికల ప్రచారం


**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంజి జయమ్మ గణేష్**



**భూదాన్ పోచంపల్లి ; ఫిబ్రవరి 06 (చట్టం ప్రతిని) :** పురపాలక ఎన్నికల ప్రచారంలో 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గంజి జయమ్మ గణేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు . అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాను . ప్రతి సమస్యలకై ప్రజలకు అండగా ఉంటానని ప్రచారం నిర్వహించారు . కార్యక్రమంలో తాటి నరసింహ , వలందాస్ ప్రవీణ్ , కొండ శివకుమార్ , తంగెళ్ల మల్లేష్ ,అమృతం బాలయ్య , దేవతల సతీష్ , బలం దాస్ నవీన్ , గోలి నవీన్ తదితరులు పాల్గొన్నారు .

## మార్పు మొదలైంది గెలుపు డిసైడైంది.

- అందరి చూపు కన్నబోయిన సుజా శ్రీనివాస్ వైపే.
- 13వ వార్డులో ప్రజల అవధులు లేని ఆదరణ.
- ఆకట్టుకుంటున్న బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం...



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో రాజకీయ మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కన్నబోయిన సుజా శ్రీనివాస్ విస్తృత ప్రచారంతో ముందుకు సాగుతూ ప్రజల ఆదరణ పొందుతున్నారు. శుక్రవారం 13వ వార్డులో గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి రెండున్నర ఏళ్లుగా కాలయాపన తప్ప చేసిందేమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే దోచుకోవడం దాచుకోవడమే తప్పా ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. విద్యావంతులమైన తాము ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వస్తున్నామని తెలిపారు. వార్డులోని ప్రజలకు ఏ కష్టం వచ్చినా వెన్నంటే ఉండి పరిష్కరిస్తామని తెలిపారు.వార్డు కౌన్సిలర్ గా గెలిపించి మున్సిపాలిటీకి పంపాలని కోరారు.13వ వార్డు ప్రజలు తమని ఆదరించి అత్యధిక మెజారిటీతోని గెలిపించాలని ఈ సందర్భంగా వారు ప్రజలను వేడుకున్నారు.

## పటాన్‌చెరులో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

సంగారెడ్డి,ఫిబ్రవరి6(ఆర్ఎన్ఎ): మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి హరీశ్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్ నాయకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.

## రాజ్యాంగ రథసారథి... డాక్టర్ బిఆర్ అంబేద్కర్..!



పవిత్ర గ్రంథం బైబిల్ భగవద్గీత
ఖురాన్ లా మెరిసే అంబేద్కర్
అందించిన భారత రాజ్యాంగం
వెలుగులు పంచే సూర్యకిరణం...

ఆకాశమంత విశాల హృదయమున్న
మేధోశిఖరం అందరి ఆత్మీయ బంధువు
బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్
అంబేద్కర్ అందించిన అక్షయపాత్ర...

చట్టసభలో ఆకలి తీర్చే
అమ్మ చేతి గోరుముద్ద...
బడుగు జీవులకు రక్షణ కవచం...
పాలకప్రభువుల చేతిలో రాజదండం...

రాజ్యాంగం మన హక్కుల నిధి..
మనసుల్ని శుద్ధిచేసే పవిత్ర గంగానది...
అంబేద్కర్ దాచిన అక్షరాల నిక్షిప్తభావాలు
మట్టిలో దాగిన మణిమాణిక్యాలు వజ్రాలు

కపట రాజకీయ నాయకుల
తీపి మాటలు...తేనె పూసిన కత్తులే...
కుట్రలు పన్నే విషనాగుల వ్యూహాలు
చీకటి మార్గాన వేసిన ముళ్ళ కంచెలే...


పాలకుల స్వార్థపూరిత
రాజ్యాంగ సంస్కరణలు
పాలకుండలో విషపు చుక్కలే...

అణగారినవర్గాల


ఆత్మగౌరవ పోరాటాలు
సముద్రంలో కెరటాలై ఉప్పొంగాలి ...
శత్రువులను దహించే అగ్నిజ్వాలగా
యువతలో రాజకీయ చైతన్యం రగలాలి

రాజ్యాధికారమే లక్ష్యంగా
ఓట్ల రామబాణాలు విసరాలి
అంబేద్కర్ ఆశయాలు సిద్ధించాలి
అపుడే పున్నమినాటి వెన్నెలవోలె
ఆ మహాత్ముడి పవిత్రాత్మకు శాంతి...

రచన: కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్



## తెరిచిన వేళలు



తెరిచిన తలుపులు ---
అతిథులను ఆహ్వానిస్తాయి,
అందాలు చూపుతాయి,
ఆనందాలు అందిస్తాయి.

తెరిచిన పుస్తకాలు ---
నిజాలు తెలుపుతాయి,
నిజాయితీ నిరూపిస్తాయి,
నమ్మకాలు కలిగిస్తాయి.

తెరిచిన కళ్ళు ---
చూపు పరిధిని దాటి,
నిజాన్ని, న్యాయాన్ని
నిశ్శబ్దంగానే గుర్తిస్తాయి.

తెరిచిన నోరు ---
అబద్ధాల మౌనాన్ని చెరిపి,
సత్యానికి స్వరం ఇచ్చి
సమాజాన్ని కదిలిస్తుంది.

తెరిచిన మనసులు ---
ద్వేషపు తాళాల్ని విరిచివేసి,
అనురాగానికి, ఆలోచనకు
విశాలమైన స్థలాన్ని ఇస్తాయి.

తెరిచిన గతము ---
జీవితపు గమ్యాల్లో దాచిన
కష్టసుఖాల సరుకును
ఒక్కొక్కటిగా బయటపెడతాయి.


తెరిచిన గుప్పెట్లు ---
పిడికిలిలో దాచిన రహస్యాల్ని వెదజల్లుతూ,
వెల్లడించటమే నిజమైన సద్గుణం అని
మనసుకు నేర్పుతాయి.

ఇవన్నీ తెరిచినప్పుడే ---
కాలమే తెరచుకుంటుంది,
మనిషి మనిషిగా ఎదిగి
జీవితం అర్థవంతమవుతుంది.

తెరిచిన వేళలే -
అంతరంగాల్లో నిద్రపోయిన
వెలుగుకు మేల్కొలుపు,
ఆలోచనల బహిరంగము.

తెరిచిన క్షణాల -
కాలం నిశ్శబ్దంగా నడుస్తుంది,
తెరిచిన వేళల -
మనసు తనే తనను చదువుకుంటుంది.

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం.



## నా బుద్ధిలత కీవు మూరాకు తొడుగు

మందాక్రాంత::
లేదేదీ లోకమున భవుడేలేని కాలంబులో నీ
వే దీపజ్యోతివి వెలుగులో వేదముల్ బుట్ట
జీవుల్
వాదోన్మాదంబున దమసులో బాటి వెల్గల్
గ్రహింపన్
లేదో వెల్గివెడద వెదజల్లేయవే వాగ్భవాణీ

మందాక్రాంత
ప్రజ్ఞానంబ్రహ్మమన మతి యాబ్రాహ్మి
సుజ్ఞానమౌ నీ
యజ్ఞానాంధ్యుండు నెఱుగునె
బ్రహ్మోస్మ్యహం సోహమున్ స్వ
స్వజ్ఞానాజ్ఞానకలిత సుహృత్పారిజాతా
ప్రసన్నన్
స్వజ్ఞానాంభోధిఁ గలుపవదే బ్రాహ్మి హంసా
తురంగీ

మందాక్రాంత::
అంగీభూతంబులు లలిత వర్ణావళుల్
ప్రజ్ఞలమ్మా
భృంగారాంగీ కొమరుడ గృపన్ వేణు
గానంబువై వే
దాంగాద్యష్టాంగ కృతులకు సద్భావమౌ
స్తన్యమీ వీ
యంగన్ నీకన్న నెవరిక హంసాసనీ
శారదాంబా

మందాక్రాంత
ఆకారంబూనని ముడి సువర్ణాక్షరాళీ
ప్రపత్తిన్
సాకారాగ్న్యాహుతి సుకృతితో సత్వసంశుద్ధి
భూతిన్
నీకారుణ్యాంబుధి మునిగి తన్నిష్ఠ
యోగార్హుడై నా
నాకారాలంకృత సుగుణ విజ్ఞానమందించు
వాణీ

మందాక్రాంత::
ఏమాయెన్ బుద్ధిలత కుసుమాళీప్రశస్తుల్
స్వశక్తుల్
ఏమాయెన్ దీక్షలు దపము వాగీశువాస
స్థలంబుల్
ఏమేమైపోవు గుణగణమెందెందు
సంలీనమౌ న
మ్మా మేధోవాసి శుభమిదుమమ్మా గృపన్
శారదమ్మా

మందాక్రాంత::
రావేనాయింటికి విభవమై రావె
సంతోషమీయన్
నావైరాగ్యార్థదమె కవికిన్ న్యాయమున్
ధైర్యమీయన్
భావాభావైక రసఝరిలో భవ్య
యోగాంతరాత్మన్
వైవిధ్యానందము నృపునకు న్బాధలౌ
లీలలమ్మా

మందాక్రాంత::
సృష్టించేవాడి ముఖముఖము న్జేరి
సంసారమున్ వి
స్పష్టంబౌ భంగి నెఱపిన వాగ్వాది రావే
దయన్ హృ
ద్గోష్టాలన్దిగ్గి పలుకిడు సద్బోధ
సారామృతాబ్రా
సృష్టించు న్దోయ మధురసము
న్జేపిదూషించు నుప్పున్

సీసము::
పొట్టకు భక్ష్యాలు భోజ్యాలు చోష్యాలు,
లేహ్యాలు పచ్చళ్లు లేమిలేని
కూరగాయలు పళ్లు దీరైన భోజనాల్,
పిండివంటలు దీపి బెట్టినట్లు
వాత్సల్య దుగ్ధంబు వాణీ ద్రవింపవే
,క్షుద్బాధ నల్లాడె కూన కొఱకు
మంకు పట్టవినయం బజ్ఞాన తిమిరంబు,
కనికరంబులు లేని కపటినేను

తే.గీ.
జ్ఞానధనము ప్రసాదించు ధ్యాన గుణము
శాస్త్రవేద పురాణ విజ్ఞాన సహిత
స్వర్ణ పీఠంబు నెక్కిన శారదాంబ
సంతు కన్నంబు బెట్టవే శాబ్ధి గృపను

రచన శంకర్ జీ డబ్బికార్
ఊరు ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956



## అందాలరాశి అప్సర ఊర్వశి



నాక లోక మందున అపురూప లావణ్యరాశి,
నర్తకీమణు లందున సౌందర్యరాశి ఊర్వశి!

బ్రహ్మర్షి విశ్వామిత్రుని ఊరువు లందున
జనించెను,
బహుముఖ ప్రజ్ఞ లందున పేరును
గడించెను!

అర్జునుని కామించి, అతనిని పేడి కమ్మని
శపించెను,
అజ్ఞాత వాసమున అది అతనికి వరముగా
పరిణమించెను!

పురూరవ చక్రవర్తిని షరతులు విధించి
వివాహ మాడెను,
పురు వంశపు ఆవిర్భావమునకు
మూలకారణ మాయెను!

కాళిదాసు మహాకవికి ఊర్వశి కావ్య
వస్తువుగా మారెను,
కమనీయమైన విక్రమోర్వశీయ కావ్యమునకు
నాంది పలికెను!


దేవులపల్లి కృష్ణశాస్త్రి విప్రలంభ శృంగార
నాయిక ఊర్వశి,
దేవ నాట్య కళాకారిణులలో అత్యంత
సౌందర్యరాశి!

విశిష్ట మునులు నర నారాయణుల
తపముకు చేసె నియంత్రణము,
వశిష్ఠ,అగస్త్యుల పుట్టుకకు మిత్రావరుణుల
ద్వార ఊర్వశియే కారణము!

తెలుగు ప్రబంధ నాయికలను మించిన
అందాలరాశి,
తెలుగు సాహిత్యమునకే వన్నె తెచ్చిన
ఊర్వశి!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

## నమ్మకమే జీవిత సాఫల్యం



...........................
సమాజాన ఆ నలుగురు అవసరమని
తెలుసుకు
యుక్తాయుక్త విచక్షతో మంచి చెడులను
గ్రహించి
అందరితో కలిసి మెలసి ఉండి
విశ్వాసం కలిగి మంచి మార్గాన పయనించి
ఈర్ష్య, ద్వేషాలు విడనాడి
అహంకార, మమకారాలకు తావివ్వక
నమ్మక ద్రోహం చేసే వారికి దూరంగా
ఉండి
కర్తవ్య నిర్వాహణ చేయు మానవుడు
మానవత్వమే మాధవత్వమని
అనురాగ,ఆప్యాయతలతో
నిష్కళంక హృదయంతో విశ్వసార్థత
కలిగిన
జీవితం సాఫల్యమే...!!
...............................

కవి మిత్ర, సాహిత్య రత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్.
(పుష్యమి)
విశాఖపట్నం

## నాలో,,నా జీవితంలో సగమైన నా జీవిత సహచరిణి



నా కష్టాల్లో సగమై
నాలో సగమై నా ప్రియ నేస్తం

నాకు తోడై నేనై నిలిచిన
నా జీవిత భాగస్వామి

నన్ను విడిచి
తన దేహాన్ని సాలించి

నన్ను ఒంటరి చేసి
తన దారిన తాను వెళ్ళింది

ఆమె పోతూ పోతూ
నన్ను తీసుకెళ్తే బావుండేది

ఈ ఒంటరితనం నాకొద్దు
నన్ను నీ వద్దకు చేర్చుకో

నేను ఎవరి కోసం బతకాలి
నేను ఇంకా ఎందుకు బతకాలి

నీవు లేని జీవితం నాకొద్దు
ఈ ఒంటరితనం నాకొద్దు

జీవ శవం గా నేనుండలేను
మనిషిగా నేను బ్రతకలేను

నేను నీ వద్దకు వస్తాను
ప్రేమతో నన్ను ఆహ్వానించు

నీ పిలుపు కోసం
నేను ఎదురు చూస్తుంటా

నీ పిలుపు కోసం నిరీక్షిస్తా
నీ పిలుపు కొరకు...

వెయ్యి కళ్ళతో...
ఎదురుచూసే నీ భర్త

నీవు లేని నీ చిరునవ్వు లేని
ఈ
అవార్డులునాకెందుకు నేస్తమా
నేనునీతోనే వస్తా ఓ నేస్తమా!

కన్నీటితో రాస్తున్న కవిత
.....................................

రచయిత సొపాటి ప్రభాకర్
బ్రాహ్మణ కోడూరు గ్రామం

.....................................
నీవులేని నీ నవ్వులేని జీవితం
నా నాకొద్దు నేను నీతోనే వస్తా
.....................................

## డబ్బుకు..జ్ఞాపకాలు ఉండవు

( Money has no Memories)

లోకాన్ని శాసించే..ధనానికి
జ్ఞాపకాలు..ఉండవు.
ఎల్లలు, అభిమానాలు
అసలు..ఉండదు.

డబ్బు ..సీతాకోక చిలుకల్లాంటిది
నిత్యం.. ఎగురుతునే ఉంటుంది.
విరి నుండి విరికి, పూ- పొద నుండి
పుష్ప వనాలకూ ఎగురుతునే ఉంటుంది.

ఎవరు..కష్టిస్తే..వారి జేబులోకి
ఎవరు..సంపాయిస్తే వారి బీరువా లోకి
ఎవరు..దోచుకుంటే వారి నల్ల ఖాతా లోకి
ఎవరు..పోగేస్తే..వారి స్విస్ అకౌంట్ లోకి

ఎగిరి.. పోతూనే ఉంటుంది.
డబ్బు..చపల చిత్తిక..!
డబ్బు..హోదాకు, ధర్మానికి
ప్రతీక..ప్రతినిధి.

డబ్బును పొదుపుగా
అదుపులో పెడితే..
అవసరానికి ఆదుకొంటుంది
ఆదరిస్తుంది.

ధనం.. గౌరవాన్ని కోరుతుంది
డబ్బు మదుపును ఆశిస్తుంది.
డబ్బును విచ్చల విడిగా..వాడేస్తే
నిన్ను..వీడిపోతుంది. మంచి పోతుంది.

విజయకుమార్ గడియా
చిత్తూరు.



## తెల్లమొగ్గ చారిత్ర్యం (అమ్మదెంత చక్కందనం)



మందిరపు మూర్తిలాంటి
బ్రహ్మయే చెక్కినశిల్పం
బంగారపు ఛాయలోని
ప్రకృతి పచ్చదనం
శీతలచంద్రుని వెన్నెల
ఒడిలోని వెచ్చదనం
సుగంధపు ఘుమఘుమలతో
తెల్లమొగ్గ చారిత్ర్యం...

నీపెదవుల చిరునవ్వు
నాకోసం అమృతము
నాజీవం నీవేగదా
నీవేనా జీవితము
అనురాగపు హారతివి
ప్రేమకే ప్రతిరూపం
ఎన్నోజన్మల పుణ్యఫలం
ఈశ్వరుని ఉపహారం...

ఆప్యాయత, అనురాగం,
ఆనందపు అవతారం
కమ్మదనపు అనుభూతి
ఆత్మీయత, ఆదర్శం,

అనుబంధం, ఆదర్శం,
తీయదనపు ప్రతిరూపం
ఆదిశక్తి అవతారం
అమ్మదెంత చక్కందనం...

తామర పూవులాంటి
అస్తిత్వం అపూర్వము
ఎఱ్ఱగులాబుల సొగసు
అందమెఱ్ఱ మందారం
నీదర్శనం భాగ్యం
నినుచూస్తేనే శుభదినం
నీపాదాల క్రింద
నిజంగానే నాస్వర్గం...

-డా. మొహమ్మద్‌షకీల్ తాజ్‌మొహమ్మద్
జాఫరీ, మంచర్ (పూణే) మహారాష్ట్ర,
భారత్

## దరహాసం

నీ ఊహల తలపుల్లో కలం కదలనంటుంది..
ఉత్తరంలో రాసే అక్షరంలోను వింతగా నీ
రూపం..
కనులు మూసినా తెరిచినా కదలాడే నీ
జ్ఞాపకమేగా..
అల్లరి కేరింతలతో నను వీడని నీడగా..
చూపుల బాణాలతో కైపెక్కించే పున్నమి
చంద్రుడిలా..
ఊసుల గుసగుసల చిలిపి ఊపిరికి అలలా..
ఎగిసిపడే ముంగురులను సుతారంగా
గింగిరాలు తిప్పే..
నీ చేతివేళ్ళ మాయ కోసం ఆశగా ఎదురు
చూస్తున్నా..
మదిని దోచిన మోహపు మల్లెల మాలికల
సందేశం..
శ్రీవారికి ప్రేమలేఖ వసంతంలో కోయిల
జతగాని కోసం,.
గొంతులో పలికిన విరహరాగాల భావనల
సరిగమలు..
ఏరి కూర్చి నీ వీనులకు ప్రణయగీతంలా
తాకి..
సందె పొద్దేళ ఆకాశంలో తారకలా తళుక్కున
మెరిసిపోవా..
విరహ జ్వాల నను కాల్చక ముందే నవనీతం
జల్లు కురిపించి..
నీ ప్రేమ కౌగిలిలో సేద తీర్చేయవా బావా..
సంతృప్తిగా ధవళ కాంత మోమున విరిసిన
దరహాసం..!

గోవర్ధన్ ఆముదాలపల్లి



# మాదక ద్రవ్యాల ప్రభావంతో.. అల్లుకున్న యుఫోరియా




ఎన్నో విజయవంతమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గుణశేఖర్.. . కానీ, కొన్నేళ్లుగా ఆయన సినిమాలేవీ ఆశించిన స్థాయిలో అలరించలేకపోయాయి. ఈ నేపథ్యంలోనే ఈసారి విజయమే లక్ష్యంగా యువతరాన్ని దృష్టిలో పెట్టుకుని తీసిన చిత్రం 'యుఫోరియా' శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చైత్ర (సారా అర్జున్) ఓ పెద్దింటి అమ్మాయి. చదువులో టాపర్. ఐఏఎస్ అవ్వాలన్నది తన లక్ష్యం. దాని కోసమే పట్టుదలగా పరీక్షలకు సిద్ధమవుతుంటుంది. ఓరోజు తన మిత్రురాలు ఓ పబ్ పార్టీకి పిలవడంతో అమ్మానాన్న అనుమతితో ఆ పార్టీకి వెళ్తుంది. అక్కడే వికాశ్ (విఘ్నేశ్ గవిరెడ్డి)తో పాటు అతని మిత్ర బృందం పరిచయమవుతుంది. చైత్ర అందచందాలు చూసి ఆకర్షితుడైన వికాశ్.. ఆమెపై కన్నేస్తాడు. తను తిరిగి వెళ్తున్న సమయంలో కారులో సరదాగా బయటకు వెళ్దామని ఆఫర్ చేస్తాడు. అయితే వికాశ్‌పై స్నేహభావంతో అతని కారెక్కిన చైత్రకు చేదు అనుభవం ఎదురవుతుంది. డ్రగ్స్ మత్తులో ఉన్న వికాశ్‌తో పాటు అతని మరో నలుగురు మిత్రులు ఆమెపై దారుణ రీతిలో అత్యాచారానికి పాల్పడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? రాష్ట్రవ్యాప్తంగా




సంచలనం సృష్టించిన ఈ రేప్ కేసును సిటీ కమిషనర్ జయదేవ్ (గౌతమ్ మేనన్) ఎలా ఛేదించారు? పేరు మోసిన రాజకీయ నేతలు, వ్యాపారవేత్తల పిల్లలు నిందితులుగా ఉన్న ఈ కేసును పరిష్కరించే క్రమంలో ఎదురైన సవాళ్లేంటి? ఈ కథ లో వింధ్య వేములపల్లి (భూమిక) పాత్రకి ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఆమె 'నేను నేరం చేశాను.. శిక్ష విధించండి' అంటూ' హైకోర్టు మెట్లు ఎక్కడానికి వెనకున్న కారణమేంటి? కమిషనర్ జయదేవ్ ప్రారంభించిన 'ఆపరేషన్ యుఫోరియా' లక్ష్యం ఏంటి? అన్నది మిగిలిన కథ. యువతరం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఏమవుతుంది.. ఆ మత్తులో విచక్షణ కోల్పోయి చేసే తప్పులకు పిల్లల జీవితాలతో పాటు కన్నవాళ్ల జీవితాలు ఎలా తలకిందుల య్యాయి? అనేది ఈ చిత్ర సారాంశం. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన జూబ్లీహిల్స్ పబ్ అత్యాచార ఘటనతో పాటు మరికొన్ని కీలక సంఘటనల్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ కథను అల్లుకున్నట్లు అర్థమవుతోంది. నిజానికి ఈ చిత్ర ట్రైలర్‌తోనే సినిమా కథేంటి? అదెలా సాగనుందన్నది ముందే క్లారిటీగా చెప్పేశారు దర్శకుడు గుణశేఖర్. కాకపోతే దీన్ని ఆయన తెరపై ఏ కోణంలో ఆవిష్కరించారు? దీనిపై ఎంత లోతుగా చర్చించారన్నది అందరిలోనూ ఆసక్తిరేకెత్తించింది.

అత్యాచార ఘటనకు సంబంధించిన వార్తల్ని అన్నింటిని ఓ దగ్గర పోగేసి తీసిన సినిమా ఇది. దీంతో ఆసక్తికర డ్రామాగా సాగాల్సిన మూవీ ఒక డాక్యుమెంటరీలా అనిపిస్తుంది. చైత్ర అత్యాచార ఘటన కేసు ఇన్వెస్టిగేషన్ మొదలయ్యాకే కథలో కాస్త సంఘర్షణ కనిపిస్తుంది. ఈ కేసులోని నిందితులతో కమిషనర్ జయదేవ్ వ్యవహరించే తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఇలాంటి అత్యాచార కేసుల్లో సాక్ష్యాల సేకరణ ఎలా ఉంటుందన్నది కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ క్రమంలో వచ్చే కొన్ని సన్నివేశాలు సున్నిత మనస్కులకు ఇబ్బందికరంగా అనిపించొచ్చు. అత్యాచార కేసులో జీవిత ఖైదు పడిన వికాశ్ గ్యాంగ్‌కు జైల్లో ఎదురైన అనుభవాలేంటి? కొడుకు చేసిన తప్పునకు ఓ తల్లిగా భూమిక సమాజం నుంచి ఎలాంటి అవమానాల్ని ఎదుర్కొంది? ఆమె తనపై తాను కేసు వేసుకుని కోర్టు మెట్లు ఎక్కడానికి కారణమేంటి? సమాజంలోని మాదక ద్రవ్యాల మూలాల్ని ఏరిపారేసేందుకు కమిషనర్ జయదేవ్ చేపట్టిన ఆపరేషన్ యుఫోరియా ఏమైంది? అన్నది ద్వితీయార్ధానికి కీలకాంశాలు. ఆసక్తికరంగా సాగాల్సిన సెకండాఫ్ ఇన్ని పాయింట్ల మధ్య గాడి తప్పిన అనుభూతి కలుగుతుంది. తప్పు చేసిన కొడుక్కి సెకండ్ ఛాన్స్ ఇచ్చి.. అతన్ని మళ్లీ దారిలో పెట్టాలనుకునే తల్లి ఆలోచన మెచ్చుకోదగ్గదే అయినప్పటికీ ఆ ప్రయాణాన్ని కన్విన్సింగ్‌గా చూపించలేకపోయారు. పతాక ఘట్టాలు అందర్నీ ఆలోచింపజేసేలా.. మనసుల్ని కదిలించేలా ఉంటాయి.

## సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో రాకాస




టాలీవుడ్ యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'రాకాస' ఇప్పుడు సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'మ్యాడ్' సినిమాతో యువ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించిన సంగీత్ శోభన్ ఈసారి ఫాంటసీ,హారర్ జానర్‌లో కొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రంలో 'ఆయ్' మూవీ ఫేమ్ నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుండగా, దర్శకురాలు మానస శర్మ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో, ఆమె నిర్మాణంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌పై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. యువతరానికి దగ్గరగా ఉండే కథలు, కొత్త కాన్సెప్ట్‌కి ప్రాధాన్యం ఇస్తూ నిహారిక నిర్మాణంలో వస్తున్న ప్రతి చిత్రం ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటోంది. ఇటీవల విడుదలైన 'రాకాస' టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫాంటసీ ఎలిమెంట్స్, హారర్ బ్యాక్‌డ్రాప్, కామెడీ టచ్ అన్నీ కలగలిపి వినోదభరితంగా టీజర్ ఉండటంతో సినిమాపై బజ్ ఒక్కసారిగా పెరిగింది. సోషల్ మీడియాలో కూడా ఈ టీజర్‌కు మంచి స్పందన లభించింది. అప్పటి నుంచి సినిమా రిలీజ్ ఎప్పుడన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'రాకాస' చిత్రాన్ని 2026 ఏప్రిల్ 3న సమ్మర్ కానుకగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పెషల్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. సమ్మర్ హాలిడే సీజన్‌ను టా÷-గ్గ్÷ట్ చేస్తూ వస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతను కూడా ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫాంటసీ, హారర్, హిలేరియస్ కామెడీ అంశాలతో ఫుల్ ఆన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం సంగీత్ శోభన్ కెరీర్‌లో మరో ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందా అనే ఆసక్తి నెలకొంది. విభిన్న జానర్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో తెలుసుకోవాలంటే ఏప్రిల్ వరకు వేచి చూడాల్సిందే.

## ఓటిటిలోకి అవార్డు ఫిలిమ్ సబర్ బోండా




'సన్‌డ్యాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్' (యూఎస్) లో ప్రదర్శితమై, విజేతగా నిలిచిన చిత్రం 'సబర్ బొండా'. ఈ అవార్డు సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చింది. 'నెట్‌ఫ్లిక్స్' ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఆ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమైన తొలి మరాఠీ సినిమా కూడా ఇదే కావడం విశేషం. 'క్యాక్టస్ పియర్స్' టైటిల్‌తో మరాఠీలో రూపొందగా.. సన్‌డ్యాన్స్ చిత్రోత్సవంలో 'సబర్ బొండా' పేరుతో ప్రదర్శించారు.

ఈ సినిమాని భూషణ్ మనోజ్, సురాజ్ సుమన్ ప్రధాన పాత్రల్లో రోహన్ పరశురామ్ తెరకెక్కించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు స్వలింగ సంపర్కుల కథగా ఈ సినిమా రూపొందింది. తండ్రీకొడుకుల సెంటిమెంట్‌కూ ఇందులో ప్రాధాన్యం ఉంది. గతేడాది జనవరిలో అవార్డు దక్కించుకున్న ఈ సినిమాని 'గోథెన్‌బర్గ్ ఫిల్మ్ ఫెస్టివల్'లోనూ ప్రదర్శించారు. సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైంది. టాలీవుడ్ హీరో రానాకు చెందిన 'స్పిరిట్ మీడియా' సంస్థ డిస్ట్రిబ్యూట్ చేయడం విశేషం.




## అర్జున్ కూతురు హీరోయిన్‌గా సీతాపయనం

ఈనెల 14న గ్రాండ్‌గా విడుదలకు సన్నాహాలు యాక్షన్ కింగ్ అర్జున్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన విభిన్న కథా చిత్రం 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ద్వారా అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ వెండితెరకు కథానాయికగా పరిచయం అవుతుండటం విశేషం. నిరంజన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రలు పోషించగా, అర్జున్ స్వయంగా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనున్నారు. అలాగే ఆయన మేనల్లుడు, యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా కూడా ఈ మూవీలో స్పెషల్ కామియో రోల్‌లో కనిపించబోతున్నారు. ఈ సినిమాను ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది.

ప్రస్తుతం అన్ని రకాల పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పటికే పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదలైన పాటలు, ఇతర కంటెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో




సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు నచ్చే హృద్యమైన అంశాలతో పాటు, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఈ చిత్రాన్ని అర్జున్ అద్భుతంగా తీర్చిదిద్దారు. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం మరియు హిందీ భాషల్లో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందింది. జి. బాలమురుగన్ సినిమాటోగ్రఫీ అందించగా, ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా పదునైన డైలాగ్స్ రాశారు. యాక్షన్ కింగ్ సినిమా అంటేనే ÷ట్స్ స్పెషల్‌గా ఉంటాయి కాబట్టి, ఈ చిత్రంలోని స్టంట్ సన్నివేశాలకు కిక్ యాస్ కాళీ కొరియోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వినూత్న ప్రచార కార్యక్రమాలతో ప్రేక్షకుల్లోకి వెళ్తున్న మేకర్స్, త్వరలోనే సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 14న ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న 'సీతా పయనం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.

-------------

## 11న ఓటిటిలోకి అనగనగా ఒక రాజు

ఈ ఏడాది సంక్రాంతికి థియేటర్లలో విడుదలైన సినిమాల్లో 'అనగనగా ఒక రాజు' ఒకటి. ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ ఖరారైంది. ఈనెల 11 నుంచి 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ కానుంది. గోదావరి నేపథ్యంతో కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన 'అనగనగా ఒక రాజు' పండగ సినిమా అనిపించుకుంది. తన కామెడీ టైమింగ్ ఎలాంటిదో హీరో నవీన్ పొలిశెట్టి ఈ చిత్రంతో మరోసారి నిరూపించారు. ఆయనకు జోడీగా నటించిన మీనాక్షీ చౌదరి అందం, అభినయంతో ఆకట్టుకున్నారు. ఈ మూవీలో చమ్మక్ చంద్ర, 'సంక్రాంతికి వస్తున్నాం' ఫేమ్ బుల్లిరాజు, రావు రమేశ్ తదితరులు సందడి చేశారు. దర్శకుడు మారి తెరకెక్కించిన ఈ సినిమా జనవరి 14న విడుదలైన సంగతి తెలిసిందే. రూ.100? కోట్లు కలెక్ట్ చేసిన సందర్భంగా.. హీరో నవీన్‌కు ప్రొడ్యూసర్ నవీన్ ఎర్నేని తాజాగా కంగ్రాట్స్ చెప్పారు. తమ కాంబినేషన్‌లో మరో మూవీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా అని తెలిపారు. గౌరవపురం జమీందార్ గోపరాజు మనవడు రాజు (నవీన్ పొలిశెట్టి). జమీందార్ మనవడు అనే పేరు తప్ప ఆస్తులేమీ మిగలకపోవడంతో




ఆర్థిక కష్టాలతో సతమతమవుతూ, పగటి కలలు కంటూ కాలం గడుపుతుంటాడు. బాగా డబ్బున్న కుటుంబానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే జీవితంలో స్థిరపడిపోవచ్చనే నిర్ణయానికొస్తాడు. చారులత (మీనాక్షి)ని చూశాక ఆమే తన రాణి అయితే కష్టాలన్నీ గ్గటెక్కేయొచ్చని భావించి, ఆమె మనసుని గెలచుకోవాలని రంగంలోకి దిగుతాడు. మరి, చారులత మనసుని ఎలా గెలిచాడు? ఆమె జీవితంలోకి వచ్చాక రాజు కష్టాలు తొలగిపోయాయా? రాజు రాజకీయాల్లోకి అడుగుపెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చింది? అన్నదే మిగతా కథ.

---------------

## మైత్రీ మూవీ మేకర్స్‌తో నవీన్ పోలిశెట్టి చిత్రం

'అనగనగా ఒక రాజు' చిత్రంతో మొదటిసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ నవీన్ పోలిశెట్టి. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ విజయంతో నవీన్ పోలిశెట్టి తన కెరీర్‌లో తొలి వంద కోట్ల మైలురాయిని అందుకున్న నటుడిగా నిలిచారు. అయితే ఈ అద్భుతమైన విజయంతో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ నవీన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా తమ తదుపరి ప్రాజెక్ట్‌లో నవీన్ భాగమవుతుండడంతో ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ప్రకటించింది. అయితే మైత్రీ బ్యానర్‌లో రాబోతున్న ఈ చిత్రం ఎలా ఉండబోతుందని ప్రేక్షకులకు ఎదురుచూస్తున్నారు.



# అండర్ 19 ప్రపంచకప్ ఛాంపియన్ భారత్





కుర్రాళ్లు అదరగొట్టారు. చిచ్చరపిడుగులు చిరుతపులుల్లా విజృంభించారు. ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడి అండర్ 19 ప్రపంచకప్‌లోనే అత్యధిక స్కోర్ సాధించి రికార్డులు బద్దలు కొట్టారు. వైభవ్ సూర్యవంశీ తుఫాన్ ఇన్నింగ్స్ ఆడడంతో భారత జట్టు ఆరోసారి అండర్ 19 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. ఇంగ్లాండ్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన కుర్రోళ్లు మరోసారి చాంపియన్లు నిలిచారు. ఇంగ్లండ్ పై భారత్ 100 పరుగుల భారీ తేడాతో తిరుగులేని విజయం సొంతం చేసుకుంది. అండర్-19 ప్రపంచకప్ 2026కు భారతదేశం ఆతిథ్యం ఇవ్వగా.. ఆతిథ్య జట్టు భారత్ విజయం సాధించింది. హరారే వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో భారత జట్టు తలపడింది. టాస్ గెలిచిన టీమిండియా బ్యాటింగ్‌కు తొలుత దిగింది. భారత బ్యాటర్లు జూలు విదిల్చి ఆడారు. భారత యువ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 411 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. ఓపెనర్ ఆరోన్ జార్జ్ 9 పరుగులకే ఔటవగా మరో ఓపెనర్‌గా దిగిన వైభవ్ సూర్యవంశీ బ్యాట్‌తో విధ్వంసం సృష్టించాడు. కొడితే ఫోర్.. కొడితే సిక్స్ అన్నట్టు ఆడేసి 80 బంతుల్లో 175 పరుగులు మెరుపు వేగంతో చేశాడు. అత్యంత వేగంగా సెంచరీ చేసిన క్రికెటర్‌గా సూర్యవంశీ పలు రికార్డులు బద్దలు కొట్టాడు. మాత్రే 53 పరుగులు చేసి రాణించగా.. అభిజ్ఞాన్ కుండు (40), కనిష్క్ చౌహాన్ (37) పర్వాలేదనిపించారు. సూర్యవంశీని కట్టడి చేయలేకపోవడమే కాకుండా భారత జట్టు స్కోర్‌ను నియంత్రించడంలో ఇంగ్లండ్ బౌలర్లు ఘోరంగా విఫలమయ్యారు. జేమ్స్ మింటో మూడు వికెట్లు తీయగా.. సెబాస్టియన్ మోర్గాన్, అలెక్స్ గ్రీన్ తలా రెండు వికెట్లు తీశారు. కళ్ల ముందు భారీ లక్ష్యం కనిపిస్తున్నా.. విజయం



అసాధ్యమని కనిపిస్తున్నా ఇంగ్లాండ్ బ్యాటర్లు కష్టపడ్డారు. ట్రోఫీ ఆశలు గల్లంతయినా కూడా పరువు కోసం బ్యాటర్లు పోరాడారు. ఎంత పోరాడినా కూడా వారి పోరాటం ఓటమి అంతరం తగ్గించడానికి తప్ప ఇంకేది కాదని వారికి కూడా తెలుసు. చివరకు అతి కష్టంగా 290 వరకు చేసి ఆలౌటైంది. భారీ లక్ష్యాన్ని ఛేధించడానికి ఓపెనర్లుగా జోసెఫ్ మోరిస్ దిగి 17 పరుగులకు ఔటవగా.. బెన్ డాకిన్స్ మాత్రం 66 పరుగులతో గొప్పగా ఆరంభించాడు. బెన్ మేస్ 45 స్కోర్‌తో రాణించగా.. కెప్టెన్ థామస్ రే 31 పరుగులతో పర్వాలేదనిపించాడు. అనంతరం వచ్చిన కాలెబ్ మాథ్యూ ఫాల్కనర్ జట్టు విజయం కోసం తీవ్రంగా శ్రమించాడు. 67 బంతుల్లో 115 పరుగులతో సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. సూర్యవంశీ స్ఫూర్తితో బ్యాట్‌తో దుమ్మురేపాడు. రాల్ఫ్ ఆల్బర్ట్ డకౌట్ కాగా.. ఫర్హాన్ అహ్మద్ ఒక్క పరుగుతో వెనుదిరిగాడు. ఆఖరులో జేమ్స్ మింటో విలువైన 28 పరుగులు జోడించాడు. బ్యాటర్లు భారీ స్కోర్ చేసినా దానికి కాపాడడంలో భారత బౌలర్లు తడబడ్డారు. రికార్డు స్కోర్‌ను రికార్డు తేడాతో ఓడించాలని లక్ష్యం విధించుకోగా బౌలర్ల వైఫల్యంతో ప్రత్యర్థి జట్టు గొప్పగా ఆడింది. పకడ్బందీగా బౌలింగ్ వేసినా కూడా వికెట్లు లక్ష్యంగా బౌలర్లు వేయకపోవడంతో భారీ విజయం లభించలేదు. అంబ్రిష్, దీపేశ్ దేవేంద్రన్ రెండేసి వికెట్లు తీయగా.. ఖిలాన్ పటేల్, కనిష్క్ చౌహాన్, ఆయుష్ మాత్రే ఒక్కో వికెట్ తీశారు. హరారే స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో వైభవ్ సిక్సర్ల వర్షం కురిపించడంతో స్టేడియం చిన్నబోయింది. 14 ఏళ్ల సూర్యవంశీ బ్యాటింగ్ చూసి ప్రత్యర్థి బౌలర్లు గజగజ వణికిపోయారు. 15 ఫోర్లు, 15 సిక్సర్లతో దంచుతుండడంతో అందరూ డబుల్ సెంచరీ చేస్తాడని భావించారు. అయితే ఒక షాట్ ఆడబోయి ప్రత్యర్థి ఫీల్డర్లకు బంతి చిక్కడంతో సూర్యవంశీ ఔటయ్యాడు. ఆ క్యాచ్ మిస్సయ్యింటే మాత్రం అండర్ 19 ప్రపంచకప్‌లోనే సూర్యవంశీ తన పేరును సువర్ణ అక్షరాలతో లిఖించుకునేవాడు. అండర్-19 ప్రపంచకప్ ఫైనల్ చరిత్రలోనే భారత జట్టు అరుదైన రికార్డును నమోదు చేసింది. అండర్ 19 ప్రపంచకప్‌లో అత్యధిక స్కోర్ సాధించిన జట్టుగా టీమిండియా నిలిచింది. గతంలో ఉన్న ఆస్ట్రేలియాను భారత్ పక్కకు నెట్టేసింది. అండర్-19 ప్రపంచకప్ 2024 ఫైనల్లో భారత్‌పై ఆస్ట్రేలియా 253 పరుగులు చేయగా.. 2026కు వచ్చేసరికి భారత జట్టు 411 పరుగులు చేసి ఆల్‌టైమ్ రికార్డును సాధించింది. ఇక అండర్19 ప్రపంచకప్‌లో 400 పరుగుల మార్కును అత్యధిక సార్లు చేసిన జట్టుగా కూడా భారత్ రికార్డులకెక్కింది. ఇప్పటివరకు ఈ ప్రపంచకప్‌లో భారత యువ జట్టు మూడు సార్లు 400కు పైగా స్కోరును నమోదుచేసింది.

## ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు

### టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్




ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా అమెరికాతో జరిగే తొలి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం ఇషాన్ కిషన్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడని తెలిపాడు. న్యూజిలాండ్, సౌతాఫ్రికాతోనే కాకుండా దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ ఇషాన్ కిషన్ సత్తా చాటాడని సూర్యకుమార్ యాదవ్ గుర్తు చేశాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబర్చిన సంగతి తెలిసిందే. తిలక్ వర్మ గైర్హాజరీలో తుది జట్టులో అవకాశం అందుకున్న ఇషాన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. న్యూజిలాండ్‌తో ఆఖరి టీ20లో శతకం బాదిన ఇషాన్ కిషన్.. సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లోనూ హాఫ్ సెంచరీతో రాణించి నిలకడను చాటుకున్నాడు. మరోవైపు న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో దారుణంగా విఫలమైన సంజూ శాంసన్ తుది జట్టులో చోటు కోల్పోయాడు. తిలక్ వర్మ రీఎంట్రీ ఇవ్వడంతో సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లో టీమిండియా మేనేజ్‌మెంట్ ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా ఆడించింది. మూడో స్థానంలో ఆడిన తిలక్ వర్మ కూడా మెరుగైన ప్రదర్శన చేశాడు. దాంతో సంజూ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికాతో మ్యాచ్ నేపథ్యంలో గురువారం మీడియాతో మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్‌ను ఓపెనింగ్ స్లాట్ గురించి ప్రశ్నించగా.. ఇషాన్ కిషన్ బరిలోకి దిగుతాడని చెప్పాడు. అతని దూకుడైన బ్యాటింగ్‌తో జట్టుకు ఎంతో ప్రయోజకరమవుతుందని అభిప్రాయపడ్డాడు.'గత కొన్ని మ్యాచ్‌ల్లో ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. దేశవాళీ క్రికెట్‌లోనూ సత్తా చాటాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ దూకుడుగా ఆడి తన జట్టును విజేతగా నిలబెట్టాడు. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఇషాన్ కిషన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. వార్మప్ మ్యాచ్‌లో మాత్రం ఓపెనర్‌గా వచ్చాడు. అతను ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా అదే దూకుడు కొనసాగించాలని కోరుకుంటున్నాను. అయితే ఫస్ట్ డౌన్ కంటే దిగువ స్థానంలోఅయితే బ్యాటింగ్ చేయడు. ఏ స్థానంలో ఆడించినా.. తన జోరు కొనసాగిస్తాడని ఆశిస్తున్నా.'అని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో ముగిసిన టీ20 సిరీస్‌లో సంజూ శాంసన్ దారుణంగా విఫలమయ్యాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 46 పరుగులే చేశాడు. అత్యధిక స్కోరు 24 మాత్రమే. 2025 నుంచి టీ20ల్లో ఓపెనర్‌గా అతను 11 ఇన్నింగ్స్‌లలో 12.18 సగటుతో కేవలం 134 పరుగులు మాత్రమే సాధించాడు, అత్యధిక స్కోరు 37. మరోవైపు ఇషాన్ కిషన్.. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 53.75 సగటు, 231.18 స్ట్రైక్‌రేట్‌తో 215 పరుగులు చేశాడు. రెండో టీ20లో 32 బంతుల్లో 76 పరుగులతో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేయగా.. ఆఖరి టీ20లో 43 బంతుల్లో 103 పరుగులతో చెలరేగాడు. సౌతాఫ్రికాతోనూ వామప్ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో సత్తా చాటి రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగాడు. తిలక్ వర్మ కూడా సత్తా చాటడంతో సంజూ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## టీమిండియాకు బిగ్ షాక్

### హర్షిత్ రాణా గాయంతో జట్టుకు దూరం

### రాణా స్థానంలో సిరాజ్‌ను ఎంపిక?




ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభానికి ముందే టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. యువ పేసర్ హర్షిత్ రాణా గాయంతో జట్టుకు దూరమైనట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లో హర్షిత్ రాణా మోకాలి నొప్పితో ఇబ్బంది పడ్డాడు. ఆ మ్యాచ్‌లో ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ చేసిన హర్షిత్ రాణా 16 పరుగులు ఇచ్చాడు. ఆ సమయంలోనూ రెండు సార్లు తన రనప్‌ను ఆపాడు. తన కుడి మోకాలిని పట్టుకుని తీవ్రమైన నొప్పితో మైదానాన్ని వీడాడు. ఆ తర్వాత మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టలేదు. అయితే హర్షిత్ రాణా కుడి మోకాలి జాయింట్‌లో సమస్య ఉన్నట్లు తెలుస్తోంది. స్కానల్లోనూ ఆ విషయం వెల్లడైనట్లు జాతీయ మీడియా పేర్కొంది. వైద్యుల సూచన మేరకు హర్షిత్ రాణా మెగా టోర్నీ నుంచి తప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే హర్షిత్ రాణా గాయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మెగా టోర్నీకి ముందు మీడియా సమావేశంలో పాల్గొన్న సూర్యకుమార్ యాదవ్‌ను హర్షిత్ రాణా గాయం గురించి ప్రశ్నించగా.. అవునని బదులిచ్చాడు. 'హర్షిత్ రాణా గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. ఆ విషయం మాకు ఈ రోజే తెలిసింది. ఒకవేళ హర్షిత్ రాణా జట్టుకు దూరమైతే.. అది మాకు పెద్ద నష్టం. మేం వేరే కాంబినేషన్లను ప్రయత్నిస్తాం. అయితే మా రిజర్వ్ బెంచ్ బలంగా ఉంది.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. హర్షిత్ రాణా స్థానంలో మహమ్మద్ సిరాజ్‌ను భారత సెలెక్టర్లు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. గత టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన జట్టులో సభ్యుడైన సిరాజ్, హర్షిత్ స్థానంలో జట్టుతో చేరడానికి ఇప్పటికే ముంబై చేరుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. హర్షిత్ రాణా లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ కూడా చేయగలడు. ఇదే విషయాన్ని కెప్టెన్ సూర్య ముందు ప్రస్తావించగా.. జట్టులో ఇప్పటికే నాణ్యమైన బ్యాటర్లు ఉన్నారని, బౌలింగ్ విభాగంలో పటిష్టత కోసం ఉత్తమమైన బౌలర్‌ను ఎంపిక చేస్తామని తెలిపారు. ఆ క్రమంలో సిరాజ్‌కు అవకాశం దక్కినట్లు తెలుస్తోంది. అయితే మహమ్మద్ షమీని ఎంపిక చేసినట్లు కూడా సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది. మరికొద్ది గంటల్లోనే హర్షిత్ రాణా గాయంపై అధికారిక ప్రకటన రావచ్చు. అప్పుడే అతని స్థానంలో ఎంపికైన బౌలర్ ఎవరా? అనేది తెలియనుంది.




## వైభవ్ వేగవంతమైన సెంచరీ



క్రికెట్ ప్రపంచంలో నేడు స్టార్స్‌గా గుర్తింపు పొందిన ఎందరో అండర్ -19 ప్రపంచకప్‌లో అదరగొట్టినవాళ్లే. వైభవ్ సూర్యవంశీ మాదిరిగానే ప్రత్యర్థులకు చుక్కలు చూపించి వార్తల్లోకి ఎక్కిన వాళ్లే. అప్పటి వరకు ప్రపంచానికి తెలియని వారి సత్తాను రికార్డులతో రుచి చూపించిన వాళ్లే. ఐపీఎల్ లాంటి టోర్నీ రావడంతో నేడు ఎక్కడెక్కడో ఉన్న వారంతా వెలుగులోకి వస్తున్నారు కానీ గతంలో అండర్ -19 అనేది యువ క్రికెటర్ల టాలెంట్ చూపించుకునే వేదికగా ఉండేది. అలాంటి వేదికపై ఎందరో సెంచరీలతో కదం తొక్కారు. అండర్ 19 వరల్డ్ కప్‌లో సెంచరీ చేయడమంటే ఆటగాడి లైఫ్‌ను మార్చుకోవడమే. అందుకే అందివచ్చిన అవకాశాన్ని వదులుకోకూడా ఉండేందుకు కుర్రాళ్లు పరుగులు వేట సాగిస్తుంటారు. అలాంటి పరుగులు వేటలో వైభవ్ సూర్యవంశీ ఇంగ్లండ్ బౌలర్లను ఊచకోత కోశాడు. 2026 అండర్-19 క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 55 బంతుల్లో సెంచరీ చేశాడు. ఇది అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్‌లో ఇప్పటివరకు నమోదైన అత్యంత వేగవంతమైన సెంచరీ ఇదే. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్ చరిత్రలో అత్యంత వేగంగా సెంచరీ చేసిన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అండర్-19 ప్రపంచ కప్ చరిత్రలో ఇది రెండో వేగవంతమైన సెంచరీ. ప్రపంచ కప్ ఫైనల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన ప్రపంచ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన విల్ మలాజుక్ పేరున ఉంది. సూర్యవంశీ ఇప్పుడు ఫైనల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రికార్డు నెలకొల్పాడు. అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్‌లో సెంచరీ చేసిన మూడో భారతీయ బ్యాట్స్‌మన్ సూర్యవంశీ. 2012లో ఉన్ముక్త్ చంద్ 2018లో మంజోత్ కల్రా ఫైనల్‌లో సెంచరీ చేశారు. సూర్యవంశీ ఈ మ్యాచ్‌లో ఇంకా చాలా రికార్డులు బ్రేక్ చేశాడు. 15 సిక్సర్లు కొట్టిన సూర్యవంశీ అండర్-19 ప్రపంచ కప్ మ్యాచ్‌లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఇప్పటి వరకు 12 సిక్సర్లే హయ్యెస్ట్‌గా ఉండేవి. ఆస్ట్రేలియాకు చెందిన మైఖేల్ హిల్ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 80 బంతుల్లో 175 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. 218.75 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో ఆడిన అతను 15 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. బౌండరీల ద్వారానే 150 పరుగులు చేశాడు. 1988లో ఆస్ట్రేలియాలో మొదటి ఎడిషన్ ప్రారంభమైనప్పటి నుంచి నేటి వరకు 161 సెంచరీలు నమోదు అయ్యాయి. మొదటి సెంచరీని మొదటి ప్రపంచకప్‌లోనే విండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాకు చెందిన బ్రెట్ విలియమ్స్ చేశాడు. అతను 122 బంతుల్లో 112 పరుగులు చేసి తొలి సెంచరీ చేసిన రికార్డు క్రియేట్ చేశాడు. ఆ టోర్నీలోనే అతను పాకిస్తాన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో 108 పరుగులు చేసి ఆసీస్‌ను ఛాంపియన్‌గా నిలబెట్టాడు. 1998-2000 ఎడిషన్లు ఇప్పటి వరకు జరిగిన టోర్నీల్లో ప్రత్యేకమని చెప్పవచ్చు. 1998లో విండీస్‌కు చెందిన క్రిస్ గేల్ బంగ్లాదేశ్‌పై 141 పరుగులు చేసి తన పవర్‌హిట్టింగ్ ప్రపంచానికి పరిచయం చేశాడు. తర్వాత క్రమంలో యూనివర్సల్ బాస్‌గా పేరు తెచ్చుకున్నాడు. ఈ రెండేళ్లలో డొమినిక్ థార్నెలీ, మార్కస్ నార్త్, జేమ్స్ హోప్స్ షేన్ వాట్సన్, జాక్వెస్ రుడాల్ఫ్ లాంటి వారంతా తమ దూకుడు బ్యాటింగ్‌తో సత్తా చాటుకున్నారు. భారత్ క్రికెట్ చరిత్రలో 2004 ఎడిషన్ చాలా స్పెషల్. టీమిండియా ఓపెన్ శిఖర్ ధావన్ ఏకంగా మూడు సెంచరీలు చేశాడు. 2006లో పుజారా తన స్టైలిష్ బ్యాటింగ్‌తో సెంచరీతో మెరిశాడు. 2008లో విరాట్ కోహ్లీ విండీస్‌పై సెంచరీ చేసి భారత్‌ను ఛాంపియన్‌గా మార్చాడు. తర్వాత టీమిండియాలోనే ఛేజ మాస్టర్‌గా మారాడు. 2012లో క్వింటన్ డి కాక్, భారత్ ప్లేయర్ ఉన్ముక్త్ చంద్ సెంచరీలతో రెచ్చిపోయారు. 2018లో శ్రీలంకకు చెందిన హసిత బోయగోడా 191 పరుగులతో అప్పటి వరకు ఉన్న అత్యధిక స్కోర్‌ను అధిగమించి కొత్త రికార్డు సృష్టించాడు. నేటికీ ఆ రికార్డు పదిలంగా ఉంది. 2020లో జైస్వాల్, 2022 రాజ్ బాబా 2024లో ముషీర్ ఖాన్, సెంచరీలు కొట్టారు.

## విన్నర్‌కు కోట్ల జాక్‌పాట్..

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 కు బీసీసీఐ భారీగానే నజరానా అందించనుంది. మొత్తంగా రూ.10 కోట్లు కేటాయించింది. విభాగాల వారీగా ఈ డబ్బును కేటాయించారు. ప్రధానంగా ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో గెలిచిన జట్టు అత్యధిక వాటా పొందుతుంది. అయితే ఫైనల్ లో ఆర్సీబీ గెలిచి చరిత్ర కూడా సృష్టించింది. టోర్నీ చరిత్రలోనే అత్యధిక పరుగులు చేసిన జట్టుగా నిలిచింది. ఇక నాలుగు సీజన్లలోనూ టేబుల్ టాపర్ గా ఉన్న జట్టు ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 ఫైనల్ విజేత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు భారీగా రూ. 6 కోట్లు గెలుచుకుంది. ఢిల్లీ క్యాపిటల్ మూడు కోట్లు అందుకుంటుంది. అంతే కాదు వ్యక్తిగత ప్రశంసలు, ఆర్థిక బహుమతులు కూడా అందుకుంటారు. ఇక ఈ మ్యాచ్ లో స్మృతి (87) జార్జియా హోల్ (79) తో అదరగొట్టారు. ఇప్పటివరకు ఢిల్లీ ప్రతిసారి ఫైనల్ కు వచ్చి ఓడిపోతూ వస్తోంది. రెండోసారి కప్పును ఆర్సీబీ కైవసం చేసుకుంది. 2023, 2025లో ముంబై.. 2024, 2026లో ఆర్సీబీ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ విజేతలుగా నిలిచాయి. అయితే ఢిల్లీ మాత్రం నాలుగు సార్లు ఫైనల్ చేరింది కానీ.. టైటిల్ మాత్రం సొంతం చేసుకోలేక పోయింది. ఒక ఉమెన్స్ ప్రీమియర్ లీ 2026లో విజేతగా నిలిచిన ఆర్సీబీకి అభినందనలు కూడా వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా ఆర్సీబీ ఫ్యాన్స్ పండగు చేసుకుంటున్నారు. స్మృతి అందరిని గర్వపడేలా చేసిందని క్రికెటర్ కోహ్లీ కూడా ఇంస్టాగ్రామ్ వేదికగా అభినందనలు తెలిపారు. టోర్నమెంట్లో అందరూ ఉత్తమ ప్రదర్శనతో అద్భుత విజయం సాధించారని అంటూ కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా వారికి కంగ్రాట్స్ చెప్పారు. ఈసారి కూడా కప్పు మనదే అంటూ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా కొన్ని రోజుల క్రితమే ప్రియుడితో అనూహ్య పరిస్థితిలో పెళ్లి రద్దయిన స్మృతి మందన్నా ఏమాత్రం తగ్గలేదు.. అందుకే విజయం కూడా వరించక తప్పలేదు. పలు రకాలుగా ఆమెపై సోషల్ మీడియాలో ప్రచారం జరిగినా.. కానీ పట్టించుకోకుండా కొన్ని రోజులకే ఆమె మళ్ళీ బ్యాట్ పట్టారు. శ్రీలంక సిరీస్‌లో పర్వాలేదు అనిపించినా.. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 లో ఆర్సీబీ సారథిగా మరోసారి సత్తా చాటారు. సీజన్లో అత్యధిక పరుగులు చేయడమే కాకుండా ఫైనల్ లో అసలైన ఛాంపియన్‌గా స్మృతి నిరూపించారు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999